డిప్యూటీ సిఎంకు తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి- ఒంటిమిట్ట

డిప్యూటీ సిఎం అంజాద్‌బాషాకు తృటిలో ప్రమాదం తప్పింది. జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డికి తిరుమల పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు ఆదివారం ఉదయం కడప నుంచి కోడూరుకు కారులో బయలు దేరారు. ఒంటిమిట్ట మండలం మంటపంపల్లె దగ్గర రాగానే వెనుక నుంచి వస్తున్న ఇన్నోవా కారును డిప్యూటీ సిఎం వాహనాన్ని పక్కనుంచి ఢీకొంది. వెంటనే డ్రైవర్ అప్రమత్తమై రోడ్డు పక్కకు పోనిచ్చి ఆపారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పి ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇన్నోవా కారును వెనుక వస్తున్న లారీ ఢీకొనడంతో ముందు వెళ్తున్న డిప్యూటీ వాహనానికి ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో డిప్యూటీ సిఎం వాహనం స్వల్పంగా దెబ్బతింది.



ప్రమాదానికి గురైన డిప్యూటీ సిఎం కారు

రెడ్డిపల్లెపై ఎందుకింత నిర్లక్ష్యం...?

- లోకల్ రైళ్ల స్టాపింగ్‌కు మోక్షం లేదా..?
- దక్షిణ భారతదేశంలో తొలి రైల్వేస్టేషన్ రెడ్డిపల్లె
- ఇక్కడ ప్రయాణికులు ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సిందేనా..?
- నిత్యం మండల కేంద్రం కంటే ఎక్కువ ఆదాయం
- అప్పట్లో రెడ్డిపల్లె వరకూ నడిచిన మద్రాసు ప్యాసింజర్

రెడ్డిపల్లె రైల్వే స్టేషన్

ప్రజాశక్తి -పుల్లంపేట

అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండల పరిధిలోని రెడ్డిపల్లె రైల్వేస్టేషన్ బ్రిటిష్ కాలం నుంచి అత్యంత ఆదరణ కలిగిన స్టేషన్. చెన్నై-ముంబై రైలు మార్గంలో తొలిసారిగా ఏర్పడిన స్టేషన్ రెడ్డిపల్లె. రైల్వే శాఖ ఈ రైల్వే స్టేషన్ ఆనవాళ్లు లేకుండా చేసిందని విమర్శను మూటగట్టుకుంది. దక్షిణ భారతదేశంలో తొలి రైల్వే స్టేషన్ రెడ్డిపల్లినే చెప్పుకుంటారు. ఆ తరువాత రెడ్డిపల్లి నుంచి నందలూరు వరకు రైలు మార్గం వేసి రైలు ఇంజన్ల నిర్వహణ కోసం చెయ్యేరు నీరు శ్రేష్టమని భావించి లోకో షెడ్ ప్రారంభించేందుకు బ్రిటిష్ రైల్వే పాలకులు ముందుకు వచ్చారు. బ్రిటిష్ కాలంలో ఏర్పాటు చేసిన రెడ్డిపల్లి రైల్వే స్టేషన్ 2003 వరకు స్టేషన్ ఉండేది. కాలక్రమమైన 2004 సంవత్సరంలో డబుల్ లైన్ రావడంతో రైల్వే స్టేషన్‌ను పూర్తిగా తొలగించారు. ఈ స్టేషన్లో పనిచేస్తున్న స్టేషన్ మాస్టర్లు, పాయింట్స్ మెన్లను అందరినీ అక్కడ నుంచి బదిలీ చేసేశారు. తర్వాత కాంట్రాక్టు పద్ధతిలో రైల్వే టికెట్లను అమ్మేందుకు బుకింగ్ రూంని నిర్మించారు. ఈ రైల్వే స్టేషన్ చుట్టు పక్కల సుమారు 35 గ్రామాలు ఉన్నాయి. రెడ్డిపల్లి రైల్వేస్టేషన్లో కరోనా ముందు వరకు నిలబడే రైళ్లు ఇంటర్ సిటీ, అరకోణం మాత్రమే. సంబంధిత అధికారులు స్పందించి రెడ్డిపల్లి రైల్వే స్టేషన్లో కరోనా ముందు నిలబడే ప్యాసింజర్ రైళ్లు యధాతథంగా కొనసాగించాలని 35 గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ చుట్టుపక్కల 35 గ్రాముల ప్రజలకు రెడ్డిపల్లి రైల్వేస్టేషన్ చాలా సౌకర్యంగాను అనుకూలంగానే ఉండేది. అనంతపురం జిల్లా గుత్తిలో ఉండే రోజు కూలి కార్మికులు మంగంపేటలో బొగ్గు రాయి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కూడా రెడ్డిపల్లి రైల్వే స్టేషన్ చాలా అనుకూలంగా ఉండేది. నిత్యం వారు వందల సంఖ్యలో ఈ స్టేషన్‌లో ప్రయాణం సాగిస్తూ ఉన్నారు. మా మొర ఉన్నతాధికారులు స్పందించి ప్యాసింజర్ రైళ్లను ఆపవలసిందిగా కోరుచున్నారు. గతంలో ఇక్కడ నుండి బొగ్గు, సరుకులు సరఫరా అవుతున్నవి. బ్రిటిష్ కాలంలో ఏర్పాటుచేసిన రైల్వే క్వార్టర్స్ కూడా ఉండేవి.

స్టేషన్‌ను ఇలా మూసేశారు..

స్టేషన్ మూసివేతకు ప్రధాన కారణంగా రెడ్డిపల్లెకు మూడు కిలోమీటర్ల దూరంలో పుల్లంపేట, ఏడు కిలోమీటర్ల దూరంలో ఓబులవారిపల్లె రైల్వేస్టేషన్లు ఉన్నాయి. రైళ్ల వేగం పెరిగిన క్రమంలో నాలుగైదు నిమిషాలలో రైలు రెడ్డిపల్లె స్టేషన్ దాటిపోతుంది. ఈ స్టేషన్ ఉండటం వల్ల రైల్వేకు ఎటువంటి ఆదాయం చేకూరడం లేదని అప్పటి రైల్వే డిఆర్ఎం విజ్ఞప్తి మేరకు రైల్వే బోర్డు ఇక్కడ స్టేషన్లను తొలగించారని రైల్వే అధికారులు చెబుతున్నారు. స్టేషన్‌ను మూసి వేయొద్దని ఇక్కడ ప్రజల విజ్ఞప్తిని అధికారులు పెడచెవిన పెడుతున్నారు.

రెడ్డిపల్లె రైల్వేస్టేషన్ వైభవం ఎలా...

బ్రిటిష్ రైల్వే పాలకుల హయాంలో రెడ్డిపల్లె రైల్వేస్టేషన్‌ను ఆధారంగా చేసుకుని ముంబై-చెన్నై రైలు మార్గం నిర్మించారు. ఈ స్టేషన్‌లో రెండు లైన్లు ఒక ఫ్లాట్ ఫామ్ ఉండేది. గూడ్స్ షెడ్డును కూడా బ్రిటిష్ వారు ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ నుంచే బొగ్గు, ఎర్రగడ్డలు, మామిడికాయలు గూడ్స్ రైళ్లో మద్రాసు హార్బర్‌కు తీసుకెళ్లి అక్కడి నుంచి ఇంగ్లాండుకు ఎగుమతి చేసేవారు. అక్కడ నుంచి గోధుమలు బార్లే దిగుమతి చేసుకునేవారు.

ఎవరికీ పట్టని స్టేషన్ తొలగింపు

ఇటీవల రెడ్డిపల్లె హాల్ట్ రైల్వే స్టేషన్‌ను, బండలు, స్టేషన్ పైకప్పు రేకులు వంటివి తొలగించడానికి రైల్వే అధికారులు వచ్చారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. కొద్ది రోజులు సమయం ఇవ్వండి మేము మీ రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి ప్యాసింజర్ రైళ్ల స్టాపింగ్ తెచ్చుకుంటామని విజ్ఞప్తి చేశారు. విక్టోరియా మహారాణి రెడ్డిపల్లి రైల్వేస్టేషన్‌ను ప్రారంభించారు. రెడ్డిపల్లి రైల్వే స్టేషన్ చుట్టుపక్కల కొన్ని ఎకరాల రైల్వే స్థలం ఉంది. దయచేసి చుట్టుపక్కల గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు ప్యాసింజర్ రైళ్ల స్టాపింగ్ రైల్వే ఉన్నతాధికారులు స్పందించి ఇవ్వవలసిందిగా గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రాజకీయ నాయకులు ఓట్ల కోసం వస్తారే తప్ప ప్రజలు కష్టకాలంలో ఉంటే ఎవరు పట్టించుకోరు అని చుట్టుపక్కల గ్రామ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఏ రాజకీయ నాయకులు మా సమస్యను తీర్చడం లేదని వారు వాపోతున్నారు.

రైల్వే స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న పరిసర ప్రాంతాల ప్రజలు (ఫైల్ ఫోటో)

ఉపాధి అవకాశాలను

సద్వినియోగం చేసుకోవాలి

- ఎన్‌సిఎస్‌పి పోర్టల్‌తో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు శ్రీకారం
- మెగా జాబ్‌మేళాలతో ఉద్యోగ నియామకాలు వేగవంతం
- మోడల్ కెరీర్ సెంటర్లతో నిరుద్యోగులకు మెరుగైన సేవలు
- జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి పి.దీప్తి

జాబ్‌మేళాల ద్వారా ఉపాధి అవకాశాలను దక్కించుకున్న నిరుద్యోగులు చిన్న, చిన్న కారణాలతో ఉద్యోగాలను వదులుకుని నిరుద్యోగులుగా మిగిలిపోవద్దు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం రిజిస్ట్రేషన్ల నమోదును ఆఫ్‌లైన్ నుంచి ఎన్‌సిఎస్‌పి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లోకి మారనుంది. దేశంలోని ఉపాధి అవ కాశాల వివరాలు అందుబాటులో రానున్నాయని, నిరుద్యోగ అభ్యర్థులకు దేశంలోని ఏ ప్రాంతాల్లోని జాబ్‌మేళాలు, రిక్రూట్‌మెంట్లలోని అవకాశాలను దక్కించుకునేందుకు అవకాశం ఉంది. జిల్లా కేంద్రాల్లో మెగా స్కిల్‌హబ్‌లు, స్కిల్‌హబ్ కళాశాలల ద్వారా సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవకాశాలకు శిక్షణ ఇవ్వడం దగ్గర నుంచి ఇతర పారిశ్రామిక అవసరాలకు అవసరమైన రీతుల్లో శిక్షణ ఇచ్చే అవకాశాలు అందుబాటులోకి రాబోతున్నాయని జిల్లా ఉపాధి కల్పన అధికారి పి.దీప్తితో ప్రజాశక్తి ముఖాముఖి...

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ముఖా ముఖి..

జిల్లాలోని నిరుద్యోగుల వివరాలను తెలపండి?

జిల్లాలో సుమారు 54,558 మంది నిరుద్యోగులు ఉన్నారు. వీరిలో పురుషులు 38,121 మంది, మహిళలు 16,437 మంది ఉన్నారు.

ఎంప్లాయ్‌మెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురించి చెప్పండి?

ఆఫ్‌లైన్ తరహాలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహించే వారం. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టాం. పోర్టల్‌లో పేర్లు నమోదు చేసిన మూడు నెలల అనంతరం రిజిస్ట్రేషన్ అవుతుందని గమనించాలి.

ప్రభుత్వ ఉద్యోగాల్లో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం పాత్ర ఏమిటి?

ప్రభుత్వ ఉద్యోగాలను 1:20 శాతం ప్రకారం చాలా తక్కువ సంఖ్యలో ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయం సిఫారసు చేయడం జరిగినమాట వాస్తవమే. మారిన పరిస్థితుల నేపథ్యంలో పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా మెగా, మినీ జాబ్‌మేళాలాల ద్వారా ప్రయివేటు రంగంలో అందివచ్చిన అవకాశాలను నిరుద్యోగులను సిఫారసు చేస్తున్నాం.

జాబ్‌మేళాల ద్వారా ఎంతమందికి ఉపాధి అవకాశాలను కల్పించారు?

జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, ఎపిఎస్‌డిసి, సి.టాప్ సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో ఈ ఏడాది జనవరి నుంచి మెగా, మినీ జాబ్ మేళాలు నిర్వహిస్తున్నాం. ప్రతి నెలా మొదటి శుక్రవారం, మూడవ మంగళ వారం జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నాం. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల వారీగా రొటేషన్ పద్ధతిలో నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకు జనవరి నుంచి ఆగస్టు వరకు 19 జాబ్‌మేళాలను నిర్వహించి 172 మందికి ప్లేస్‌మెంట్స్ ఇప్పించాం.

జాబ్‌మేళాలకు హాజరైన సంస్థల వివరాలేవి?

ఉపాధి కల్పన కార్యాలయం నిర్వహించిన జాబ్‌మేళాలకు టిసిఎస్, మైక్రోసాఫ్ట్, వంటి ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరై ఉద్యోగ నియామకాలు చేపట్టాం. ఇతర సంస్థలకు 558 మంది వరకు నియమితులయ్యారు. వీరిలో చాలా మంది నియమించుకున్న సంస్థల్లో పనిచేయడానికి స్థల, కాలాదుల పేర్లతో విధులకు గైర్హాజరయ్యారు. దొరికిన అవకాశాలను కనీసం మూడు, నుంచి ఆర్నెళ్లపాటు సద్వినియోగం చేసుకోవాలి. అనంతరం సీనియారిటీ రావడం ద్వారా మరింత మెరుగైన ఉపాధి అవకాశాలను దక్కించుకునేందుకు మార్గం సుగమం అవుతుంది.

మోడల్ కెరీర్ సెంటర్ల ఉపయోగాలేమిటి?

టెన్త్, ఇంటర్ ఉత్తీర్ణులైన ఉద్యోగులకు కెరీర్‌ను ఎంపిక చేసుకోవడంలోని గందరగోళానికి తెరపడుతుంది. కేంద్రం ఫేస్-1, 2, 3 దశల వారీగా ఆయా మోడల్ సెంటర్ల ఏర్పాటుకు సంబంధించి జిల్లాలను ఎంపిక చేస్తోంది. కడప జిల్లా ఫేజ్-2 కేటగిరీ కిందకి వచ్చింది. జిల్లాలోని ఉపాధి కల్పనా కార్యాలయంలో ఐటి ల్యాబ్, శిక్షణార్థులకు గ్రూప్ డిస్కస్ గదులను ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఈలెక్కన మొత్తంగా నిరుద్యోగులను పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వడానికి ఉపయోగపడుతుంది.

స్కిల్‌హబ్స్ ఏర్పాట్ల గురించి తెలపండి?

జిల్లాలోని ప్రతి అసెంబ్లీ పరిధిలో స్కిల్‌హబ్‌ను ఏర్పాటు చేస్తాం. ఫేజ్-1 కింద నాలుగు స్కిల్‌హబ్స్ ఏర్పాటు చేయడానికి అవకాశం లభించింది. కడప జిల్లా కేంద్రంలోని ఐటిఐ సెంటర్‌లో రెండు, జమ్మలమడుగు పాలిటెక్నిక్ కళాశాలలో ఒకటి, పులివెందులలో రెండు, చక్రాయపేట, వేముల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఒకటి చొప్పున బ్యాచ్‌కు 30 మందితో నిర్వహిస్తున్నాం.

స్కిల్‌హబ్ కళాశాల ఏర్పాటు ఎప్పుడో?

ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో స్కిల్‌హబ్ కళాశాలను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కోర్సులను రూపకల్పన చేస్తాం. మెకానికల్, డిప్లమో తదితర ఆధునిక కోర్సుల శిక్షణార్థులను పారిశ్రామిక సంస్థలతో అనుసంధానం చేస్తాం. ఫలితంగా ఉపాధి కల్పనా కార్యాలయం ద్వారా మరింత మందికి ఉపాధి అవకాశాలు చేరువ అవుతాయని చెప్పవచ్చు.

సంతకాల సేకరణలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు

సిపిఎస్ రద్దు చేయాలని సంతకాల సేకరణ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ముఖ్యమంత్రి సిపిఎస్ రద్దు చేస్తూ ప్రకటన చేయాల్సిందేనంటూ ఉద్యోగ, ఉపాధ్యాయులు యుటిఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. పలు ప్రాంతాల్లోని ఉపాధ్యాయుల ఇళ్ల వద్దకే వెళ్లి నాయకులు సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకం అమలు చేస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు మాటతప్పారని పేర్కొన్నారు. జిపిఎస్ విధానం ప్రతిపాదనను ముందుకు తీసుకురావడాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు తిరస్కరించి పాత పెన్షన్ సాధనకు పోరాటంలో కలిసి రావాలని కోరారు. సాధ్యమైనంత త్వరగా జిపిఎస్ విధానం అమలు చేసి సమస్య ముగిసిపోయినట్లు ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ చంగల్ రాజు, జిల్లా సిపిఎస్ కన్వీనర్ రమణ మూర్తి, రాజంపేట మండల అధ్యక్షులు రమణయ్య, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, వినోద్ కుమార్, సతీష్, వీరయ్య, శ్రీనివాసులు, రమణ, గోవిందమ్మ, రామ్మోహన్, జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహిళా రైతుకు అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-రామాపురం

రైతునేస్తం' 18వ వార్షికోత్సవ సందర్భంగా మండలానికి చెందిన మహిళా రైతు శ్రీదేవికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు స్వర్ణ భారత్ హైదరాబాద్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆదివారం అవార్డును అందజేశారు వ్యవసాయ రంగానికి జీవితాంతం సేవలందించిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఐ.వి.సుబ్బారావు పేరిట రైతునేస్తం పురస్కారాలను వ్యవసాయ, అనుబంధ రంగాలలో విశేష ప్రతిభ కనపరచిన శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, విస్తరణ అధికారులు, అగ్రి జర్నలిస్టులను ఘనంగా సన్మానిస్తారు. ఆదివారం గోపాల్ భాయ్ సంతారియచే వ్యవస్థాపకులు బన్సీ గిరి గోశాల గోకుపామృతంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు నిర్వహించారు అనంతరం రైతు నేస్తం అవార్డును అన్నమయ్య జిల్లాకు చెందిన మహిళా రైతు శ్రీదేవికి అందజేశారు.

మహిళా రైతుకు అవార్డు అందజేస్తున్న మాజీ రాష్ట్రపతి వెంకటయ్యనాయుడు

టిటిడిలోకి సౌమ్యనాథ స్వామి ఆలయం విలీనం

ఆలయ ఆస్తులు, 90 గ్రాముల బంగారం, 90 కిలోల వెండి అప్పగింత

ప్రజాశక్తి-నందలూరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన, చారిత్రాత్మక దేవాలయమైన శ్రీ సౌమ్య నాథ స్వామి ఆలయం ఆదివారం శాస్త్రోక్తకంగా దేవాదాయా శాఖ అధికారులు, ఆలయ పాలక మండలి అధ్యక్షులు అరిగెల సౌమిత్రి చంద్రనాథ్, ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిటిడి అధికారులకు రాతపూర్వకంగా విలీనం చేశారు. సోమవారం నుండి టిటిడి ఆధ్వర్యంలో నిత్య నైవేద్యాలు, ప్రత్యేక పూజలు, పూజ కైంకర్యాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా స్వామివారి వెండి, బంగారు నగలు, ఆలయ సంబంధిత వస్తువులు టిటిడి డిప్యూటీ ఇఒ నగేష్ కుమార్ కు రాతపూర్వకంగా అప్పగించారు. ఈ సందర్భంగా ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కొద్ది సంవత్సరాలుగా ఆలయం దినదినాభివృద్ధి జరుగుతోందని, 2019 నుంచి మరింత అభివృద్ధి జరగడమే కాక, అన్నదాన కార్యక్రమాలు కూడా ప్రతివారం జరుగుతున్నాయన్నారు. భక్తులు కానుకులను అందజేస్తున్నారని దీనికి సంబంధించిన నగదును స్వామి వారి ఖాతాలో జమ చేశామన్నారు.

విలీన పత్రాన్ని టిటిడి అధికారులకు అందజేస్తున్న ఎంపిపి, చైర్మన్

ఆలయం టిటిడిలోకి విలీనమైతే మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్‌రెడ్డి, మాజీ టిటిడి బోర్డు సభ్యులు మేడా రామకృష్ణారెడ్డి కృషి ఫలితంగా టిటిడిలోకి ఆలయం విలీనం కావడం వల్ల స్వామివారి కీర్తి దేశ నలుమూలలకు పాకుతుందన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలతో పాటు, నిత్య అన్నదానం జరిగేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా దేవాదాయ శాఖ అధికారి సి.విశ్వనాథ్ మాట్లాడుతూ స్వామివారికి చెందిన సుమారు 90 గ్రాముల బంగారు నగలు, 90 కిలోల వెండి నగలు, 8 మంది సిబ్బంది, ఆలయ సంబంధిత వస్తువులను టిటిడి అధికారులకు అప్పగించామని తెలిపారు. స్వామివారి ఖాతాలోని నగదును రెండు మూడు రోజుల్లోగా టిటిడి ఆడిట్ అధికారులకు అప్పగించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఆర్ డిప్యూటీ ఇఒ గోవింద రాజులు, టెంపుల్ జనరల్ సెక్షన్ గుణభూషన్‌రెడ్డి, దామోదర్, విజిలెన్స్ ఇన్స్పెక్టర్ సుబ్బరాజు, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ అధికారులు, టిటిడి అర్చకులు, నందలూరు మండల ప్రజలు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారం, వెండి ఆభరణాలను లెక్కిస్తున్న టిటిడి అర్చకులు, అధికారులు

కుల వివక్ష నిర్మూలనకు నడుం బిగించాలి

కెవిపిఎస్ జిల్లా కో-కన్వీనర్ డి.సి.వెంకటయ్య

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

కుల వివక్ష నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కెవిపిఎస్ జిల్లా కో-కన్వీనర్ డి.సి.వెంకటయ్య పేర్కొన్నారు. ఆదివారం సంబేపల్లి మండలం దేవపట్లలో కుల వివక్షవ్యతిరేక పోరాట సంఘం, కెవిపిఎస్, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.రామాంజులు, డి.సి.వెంకటయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలైనా, మనిషిని మనిషిగా చూడటం లేదని, కుల వివక్షత అంటరానితనం, నేటికీ దేశంలోనూ రాష్ట్రంలోనూ, ప్రత్యక్షంగా పరోక్షంగా ఉందని ఆరోపించారు. కెవిపిఎస్ పోరాట ఫలితంగానే, జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు చేసి, ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి, అనేక సూచనలు చేసిందని చెప్పారు. కానీ పాలకవర్గాలు వాటిని అమలు చేయలేదని విమర్శించారు, ప్రతి నెలా 30వ తేదీ గ్రామాల్లో, కుల వివక్షతకు వ్యతిరేకంగా, సదస్సులు, తహశీల్దార్, ఎంపిడిఒ, ఎస్ఐ ఆధ్వర్యంలో నిర్వహించాలన్న ఆదేశాలు అమలు చేయడం లేదన్నారు. ఎస్సీ ఎస్టీ చట్టాలని సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 50 వేల ఎస్‌సి, ఎస్‌టి, బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. దళితుల భూమి కొనుగోలు పథకాన్ని వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని, దాని పునరుద్ధరించాలని పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేయలేదని, దళితులకు భూమి పంచితేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని చెప్పారు. డప్పు, చర్మ కళాకారులకు వయస్సుతో నిమిత్తం లేకుండా పింఛన్లు ఇవ్వాలని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహించే భూ పోరాటాలకు సంపూర్ణ మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. కెవిపిఎస్, ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన కోసం పోరాడుతుందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా కెవిపిఎస్‌ని అన్ని మండలాల్లో నిర్మించాలని, సంఘాన్ని బలోపేతం చేయాలని, పిలుపునిచ్చారు. **నూతన కమిటీ ఎన్నిక..** మండల కన్వినింగ్ కమిటీ కన్వీనర్‌గా ఎస్. రామచంద్ర, కో-కన్వీనర్‌గా ఆర్.కన్నయ్య కమిటీ సభ్యులుగా పెరుమాల్, దిలీప్, నాగలేష, అశోక్, రామకృష్ణ, రమణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా కో-కన్వీనర్ డిసి వెంకటయ్య

తులసిరెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అధికారంలోకొస్తే 'ఆరు సూత్రాలు' అమలు : పిసిసి

ప్రజాశక్తి - రాయచోటి

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు సూత్రాల కార్యక్రమం అమలవుతుందని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన వేంపల్లి నుంచి చిత్తూరుకు వెళ్తుండగా మార్గ మధ్యలో రింగ్‌రోడ్డు వద్ద కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఒక శని గ్రహంలా, ప్రాంతీయ పార్టీలైన వైసిపి, టిడిపి రాహు కేతువులా మారాయని విమర్శించారు. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్ని ప్రాంతాలకు అన్ని రంగాలకు ఆరు సూత్రాల కార్యక్రమం అమలు చేస్తుందన్నారు. తెలిపారు. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం, పోలవరం, విశాఖ రైల్వే జోన్, రూ.3 లక్షల వరకు వ్యవసాయ రుణమాఫీ, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ పంపిణీ వంటి సంక్షేమ పథకాలను అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాయచోటి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్.అల్లా బకాష్, ఎపిసిసి డెలిగేట్ ఎస్ఎండి గౌస్, పిసిసి మెంబర్ ఖదీర్, పిసిసి మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీక్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్నకృష్ణ అమర్‌నాథ్‌రెడ్డి, ఖాదర్‌ఖాన్, రవణమ్మ, నాగలత, ఇమ్రాన్, ఇర్ఫాన్, వెంకీ పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందించిన డ్రైవర్‌కు సన్మానం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

అత్యవసర సమయంలో ఉత్తమ సేవలు అందించిన 108 అంబులెన్స్ వాహన డ్రైవర్‌ను ఆదివాంరం ఎస్ఐ ఫాతిమా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ జ్ఞాపకార్థ దినోత్సవం సందర్భంగా అత్యవసర సమయాల్లో తక్షణం స్పందించిన వారిని గుర్తించి ఘనంగా సత్కరించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రమాద సమయాల్లో బాధితులను తక్షణం కాపాడటం, వెంటనే బాధ్యతలను ఆసుపత్రికి తరలించడం, వారికి వైద్య సేవలు అందించడం, పోలీసులకు తక్షణ సమాచారమివ్వడంవంటి వాటిలో ఉత్తమ సేవలు అందించిన నిమ్మనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో 108 అంబులెన్స్ వాహనం డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సూరిని ఎస్ఐ ఫాతిమా, సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్‌లో దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నవయుగనాథ్, కానిస్టేబుల్ శివ, రామచంద్ర పాల్గొన్నారు.

108 అంబులెన్స్ డ్రైవర్‌ను సన్మానిస్తున్న ఎస్ఐ ఫాతిమా, పోలీసులు

క్రీడాకారులను సత్కరిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు

జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం గర్వకారణం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట వాసులు జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం గర్వకారణమని హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు పలుకూరి వెంకటరమణ పేర్కొన్నారు. ఈ నెల 10, 11, 12వ తేదీలలో జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించిన "అల్టిస్ నేషనల్ ఛాంపియన్ షిప్-2022"లో "పెడల్ స్టిక్ విభాగంలో అండర్-9 కేటగిరీలో స్వర్ణ పతకం సాధించిన పి.హర్ష ఆనంద్, కాంస్య పతకం సాధించిన పి.రుద్రరూప్ ఆనంద్‌లను హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఆ క్రీడాకారుల తండ్రి, శిక్షకుడు ఆనంద్ ఆచారిని కూడా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం ఎంతో ఆనందించదగ్గ విషయం తెలిపారు. కఠోరమైన సాధన, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం కలిగిన వారే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. శిక్షకుడు ఆనంద్ ఆచారి అర్బన్‌తో పాటు థాయ్ బాక్సింగ్‌లో కూడా శిక్షణనిస్తూ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్‌లో సమన్వయకర్తగా వ్యవహరిస్తుంటారని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాలేటి రాధాకృష్ణారెడ్డి, పొత్త నరసింహులు, రంగస్వామి, ఎనుమూరి దొరస్వామి ఆచారి, విశ్వనాథ్, హరికృష్ణరాజు, వెంకటేష్, రామమూర్తి పాల్గొన్నారు.

నేడు శ్రీనేలమల్లేశ్వర ఆలయంలో కుంభాభిషేకం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

తవళం అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ యోగా నేలమల్లేశ్వర స్వామి దేవస్థానంలో కుంభాభిషేక మహోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులు గోపాలకృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో వచ్చే చివరి సోమవారం కావడంతో ఆనవాయితీగా ఆలయం వద్ద నిర్వహించే కుంభాభిషేక మహోత్సవానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశామని, భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కుమార నది జలాలతో స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిర్వహిస్తారన్నారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్దకు మదనపల్లి ఆర్టీసీ డిపో-2 వారు బస్సులను నడుపుతున్నట్లు పేర్కొన్నారు.

యోగా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ యువరాజ్

రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో మిట్స్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కురబలకోట

మండలంలోని అంగళ్ళలోని మిట్స్ కళాశాలలో బి.టెక్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి డి.అరవింద్ రాష్ట్ర స్థాయి యోగా పోటీలో ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు విశాఖపట్నం జిల్లా భీమునిపట్నంలోని సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ హైస్కూల్‌లో పోటీలు నిర్వహించారు. 47వ ఆంధ్రప్రదేశ్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్-2022లో తృతీయ స్థానంలో నిలిచి ప్రతిభ కనపరిచినట్లు పేర్కొన్నారు. అరవింద్‌ను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ దామోదరన్, తదితరులు అభినందనలు తెలిపారు.

ఆలయాన్ని సందర్శించిన చిత్రదుర్గ పీఠాధిపతి

ప్రజాశక్తి -కలకడ

శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ఇమడి సిద్ధరామేశ్వర స్వామి సందర్శించారు. పీఠాధిపతిని ఆలయ పూజారులు వడ్డెర కుల బంధువులు ఆలయ సంప్రదాయంతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిలు పూజానంతరం ఈ పురాతనమైన గుడి విశేషాలను పూజారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఆలయాన్ని సందర్శించడం చాలా ఆనందంగా ఉందని స్వామి తెలిపారు. గుడి పరిసరాలను పరిశీలించారు. వడ్డెర కుల గురువైనటువంటి సిద్దరామేశ్వర స్వామివారికి సంబేపల్లి, కలకడ మండలాల వడ్డెర విద్యావంతుల వేదిక కుటుంబ సభ్యులు స్వామివారికి శాలువాలు పూలమాలలతో గొప్పగా సన్మానం గావించారు. కార్యక్రమంలో బెంగుళూరు కేబి రమణ, జిల్లా వడ్డెర విద్యావంతుల వేదిక ఉపాధ్యక్షులు కుంచపు రెడ్డయ్య, కలకడ మండలం అధ్యక్షులు ఆట్టుకలకు రవి, గౌరవాధ్యక్షులు ఎన్ ఆర్సీ సురేంద్ర, ఎన్ ఆర్సీ రామానుజులు కలకడ వడ్డెర విద్యావంతుల వేదిక కమిటీ సభ్యులు కోటకొండ రెడ్డప్ప, శ్యామియాన శివశంకర, ప్రధాన కార్యదర్శులు వెంకటరమణ, పేట్ల వెంకటాద్రి, వెంకటరమణ, వీరంరెడ్డి స్వామివారిని సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి -చిట్వేలి

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ముఖ్య రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దాత ముఖ్య రూపానందరెడ్డి దంపతులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఫోన్ల ద్వారా నియోజకవర్గ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజ హితం కొరకు ముఖ్య రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా పలు సమాజసేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న వారు అభినందనీయులన్నారు. ఈ వైద్య శిబిరానికి 1450 మంది రోగులు ఓపి తీసుకోగా, శస్త్ర చికిత్స కోసం 160 మందిని తిరుపతి ఆసుపత్రికి తరలించారు. వైద్య శిబిరంలో వాలంటీర్ సేవలందించిన 100 మంది ఎన్‌సిసి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం శిబిరంలో పాల్గొన్న మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ చిట్వేలి శాఖ సభ్యులు రూపానంద రెడ్డికి శాలువాతో సత్కరించి మెమెంటో అందించారు. అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యులకు రూపానందరెడ్డి మెమెంటోలు అందజేశారు. ఈ శిబిరంలో పాల్గొన్న రెండు వేల మందికి అల్పాహారం మధ్యాహ్న భోజన సదుపాయాలు దాత కల్పించారు. కార్యక్రమంలో ఎంపిపి చంద్ర, వైస్ ఎంపిపి సుబ్రమణ్యంరెడ్డి, నాయకులు ఎల్.వినోహర్‌రెడ్డి, పాటూరు శ్రీనివాసులురెడ్డి, ఉమా మహేశ్వర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ముక్కసాయినరసింహారెడ్డి, వీరనారాయణరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, చక్రపాణిరెడ్డి, ఎన్‌సిసి అధికారి రాజశేఖర్, పిఇటి ఉపాధ్యాయులు డేవిడ్ ప్రసాద్ పాల్గొన్నారు.

రూపానందరెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు, స్థానికులు

బీళ్లుగా పంట భూములు

బీడుగా మారిన వ్యవసాయ భూమి

- వర్షాలున్నా.. దిగుబడి సున్నా
- గిట్టుబాటు ధరలు లేక ఆసక్తి చూపని రైతులు

ప్రజాశక్తి -చిన్నమండెం

మండలంలోని అధికశాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఖరీఫ్, రబీ సీజన్‌లలో వరి, టమోట, వంకాయ తదితర పంటలను అధికంగా పండిస్తారు. మూడేళ్లుగా పండించిన పంట సకాలంలో చేతికి అందకపోవడం, పెట్టిన ఖర్చులు రాకపోవడం, పంటలు రోగాల బారిన పడడం , మధ్య మధ్యలో తుపానులు రావడంతో చేతికొచ్చిన పంటలు కాస్త చేజారి పోవడం వంటి కారణాలతో రైతులు పంటలు పండించడానికి ఆసక్తి కనపరచడం లేదు. చిన్నమండెం మండలంలో దాదాపు 80 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తూ ఉంటారు. రబీ సీజన్ మొదలై దాదాపుగా ఒక నెల కావస్తున్నా పంటలు పెద్దగా కనిపించడం లేదు. పైగా అధికారులు రైతులకు సేంద్రీయ పద్ధతి ద్వారా ఎరువుల అందించి తక్కువ మోతాదులతో పంటను పండించే విధంగా రూపకల్పన చేయడంలో విఫలమయ్యారు. ఫలితంగా రైతులు ఏ పంట వేస్తే అధిగ దిగుబడులొస్తాయో వ్యవసాయాధికారులు వివరించి ఉంటే కొంతమందైనా సాగుపై ఆసక్తి పెంచుకునేవారు.

గిట్టుబాటు ధర రాలేదు..

20 ఏళ్లుగా టమోటా పంటను పండిస్తూ జీవనం సాగిస్తున్నాను. మూడు సంవత్సరాలుగా కూలి రేటు పెరగడం, పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో చాలా ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి.

- విజయ భాస్కర్‌రెడ్డి, రైతు, కలిబండ.

సరైన దిగుబడి లేదు

చాలా ఏళ్ల నుంచి వరి సాగు చేస్తున్నాను. మూడేళ్లుగా వరిసాగులో నష్టలు వస్తున్నాయి. పైగా కూలి రేటు కూడా పెరిగింది. అకాల వర్షాలతో పంటలు కాస్త తుడిచి పెట్టుకుపోయాయి. ప్రభుత్వమే ఆదుకోవాలి.

-శ్రీధర్, రైతు, దిగువగొట్టివీడు.

'రైతులు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడాలి'

ప్రజాశక్తి-పీలేరు

రైతులు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోధిషా వలి తెలిపారు. పీలేరు సిఎన్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టులో భాగంగా ఆదివారం కె.వి పల్లి మండలం నూతనకాల్వ గ్రామ రైతులకు, రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రయోజనాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బోధిషా వలి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. అసంఘటిత రంగమైన వ్యవసాయంలో సాధారణంగా వచ్చే ఊహించని పరిణామాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వాలు రైతులను సంఘటితపరిచి ఉత్పత్తిదారుల సంఘాలుగా మలుస్తున్నాయన్నారు. సంఘటితంగా వ్యవసాయం చేయడం, తమ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవడం, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలు మార్చుకోవడం, సామూహికంగా ఎరువులు, పురుగుల మందుల కొనడం వంటి చర్యలతో రైతులు పంట పెట్టుబడిని గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు. ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 32 ఎఫ్.పి.ఓలు పనిచేస్తున్నాయన్నారు. ఎఫ్.పి.ఓలను సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ఒక్కో ఎఫ్.టి.ఓకు ఒక కలెక్షన్ సెంటరును మంజూరు చేస్తోందని, దాని నిర్మాణానికి రూ.15 లక్షలు వ్యయం అవుతుందని, అందులో రూ.11.25 లక్షలు సబ్సిడీగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయని ఎఫ్.పి.ఓలు కేవలం రూ.3,75,000 మాత్రం భరించుకోవాలన్నారు. వీటితో పాటు ఆసక్తిగల ఎఫ్.పి.ఓలకు రూ.12.50 లక్షల వ్యయంతో 10 టన్నుల సామర్థ్యం గల కోల్డ్ స్టోరేజ్ కూడా మంజూరు చేస్తారని, ఆ మొత్తంలో 75 శాతం సబ్సిడీగా లభిస్తుందని పేర్కొన్నారు. కాబట్టి రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని రైతు సంఘంగా ఏర్పడాలని సూచించారు. పీలేరులోని సిసిడి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎఫ్.పి.ఓ విధి, విధానాలు ప్రస్తుతం విజయవంతంగా నడుస్తున్న ఎఫ్.పి.ఓల వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఎన్ఆర్ కళాశాల విద్యార్థులు అశ్వాక, మహిత, దేవి ప్రియ, మాధవి, భానుప్రియ, గీతాంజలి, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు షావలి

ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చిన్నమండెం

ఇటీవల మండలంలోని చిన్ననర్సుపల్లికు చెందిన రవి, అతని భార్య, ముగ్గురు పిల్లలు రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. ప్రమాదంలో అతని కుమార్తె మృతిచెందింది. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబానికి ఆదివారం చిన్నమండెం బెస్తపల్లికు చెందిన లయన్ బి రామ్మోహన్, ఆయన తండ్రి రమణయ్య రూ. 15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా లయన్ క్లబ్ అధ్యక్షులు మహ్మద్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి తమ వంతు సాయంగా నగదు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ శివారెడ్డి, మట్లి సర్పంచ్ లయన్ నాగార్జున ఆచారి, లయన్ వెంకటరామిరెడ్డి, లోకేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

12 మందికి కంటి ఆపరేషన్లు

ప్రజాశక్తి - రాయచోటి

మండల పరిధిలోని చెన్నముక్కపల్లెలో ఉన్న లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరంలో 12 మందికి ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట, రైల్వేకోడూరు, కె.వి.పల్లె, యర్రావారి పాలెం, కలకడ, కలికిరి, గుర్రంకొండ, పెద్దమండెం, కదిరి, చక్రాయపేట తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 35 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అర్హులైన 12 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు. గతంలో ఆపరేషన్ చేయించుకున్న 45 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంటి ఆసుపత్రి చైర్మన్ వై.వి స్వరూప గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్‌బాష, కంటి వైద్యులు సురేష్ బాబు, భార్గవి, ఆప్తమాలిక్ అసిస్టెంట్ రాజగోపాల్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ప్రతి ఒక్కరిలో సేవాభావంతో పాటు సమాజ సేవకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయాలని అర్బన్ సిఐ సుధాకర్‌రెడ్డి, వైసిపి మైనార్టీ నాయకులు బెపారి మహ్మద్‌ఖాన్, ముస్లిం మత గురువు సర్కాజి రాత్రి అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో జరియా ఫౌండేషన్ వారి దాతృత్వంతో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిసర ప్రాంతాలలో చలితో ఇబ్బందులు పడుతున్న వృద్ధులకు వారి వంతు సహాయంగా దుప్పట్లు పంపిణీ చేయడం చాలా అభినందనీయమన్నారు. ప్రభుత్వాస్పత్రిలో వైద్యం కోసం వచ్చిన రోగులకు కూడా దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో తమల్ని భాగస్వాములుగా చేయడం చాలా హర్షణీయమన్నారు. ఎంతో మంది సరైన సదుపాయాలు లేకుండా రోడ్లు, బస్టాండ్, పరిసర ప్రాంతాలలో ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారికి దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఖైజర్, జిలాన్, మహమ్మద్ ఆలీ, కృష్ణ, జాబీర్, గౌస్ బాషా, రఫీ, జమాల్, హైదర్, సయ్యద్, యసుఫ్, షబ్బీర్, సైఫ్ పాల్గొన్నారు.

గంగిరెడ్డికి డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమాచార్య విద్యా సంస్థల అధినేత చొప్పా గంగిరెడ్డి విద్యా రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి సెయింట్ మథర్ థెరిసా యూనివర్సిటీ, మలేషియా వారు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవార్డును మలేషియాలో ఆదివారం ఇచ్చారన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించే లక్ష్యంగా 1998వ సంవత్సరంలో అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్టును నెలకొల్పమన్నరు రెండు దశాబ్దాలకుపైగా వివిధ ప్రాంతాలలో విద్యా సంస్థలను స్థాపించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణతో కూడుకున్న విద్యను అందించి విద్యారంగంలో చేసిన అనేక సేవలకుగాను ఈ గౌరవ డాక్టరేట్ లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తాను నెలకొల్పిన కళాశాలలో చదువుకున్న అనేక మంది విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించడం జరిగిందన్నారు. అలాగే అనేక మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించామన్నారు. డాక్టరేట్ పురస్కారం పట్ల అన్నమాచార్య విద్యాసంస్థలలో పనిచేస్తున్న సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

అధిక ప్రయాణికులతో వెళుతున్న వాహనంపై కేసు నమోదు

ప్రజాశక్తి- కలకడ

అధిక ప్రయాణికులతో వెళుతున్న నాలుగు వాహనములపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. మండల కేంద్రమైన కలకడ పోలీస్ స్టేషన్ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అధిక ప్రయాణకులతో వెళుతున్న రెండు ఆటోలు, రెండు ఐచర్ బండ్లు ఎలాంటి అనుమతులు లేకుండా, మోతాదుకు మించి అధికమైన ప్రయాణికులను వేసుకుని ప్రయాణించడం గుర్తించిన ఎస్ఐ నాలుగు వాహనములపై కేసు నమోదు చేసి అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా వాహనంలో అధిక లోడుతో ప్రయాణం చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్‌లు పాల్గొన్నారు.

రైతులకు రూ.30 కోట్ల రుణాలు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

సహకార సంఘం అందించే వ్యవసాయ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం ప్రెసిడెంట్లు ఎర్రంరెడ్డి, పోలిరెడ్డి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. సహకార సంఘం వారోత్సవాల్లో భాగంగా ఆదివారం లక్కిరెడ్డిపల్లె సొసైటీ కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో మద్దిరేవుల లక్కిరెడ్డిపల్లి సొసైటీల ద్వారా రైతులకు రూ.30 కోట్ల ధీర్ఘకాలిక రుణాలను అందించామన్నారు. ప్రతి ఎకరాకు రెండు లక్షల రూపాయలు సహకార బ్యాంకు ద్వారా రైతు రుణాలు పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్‌చైర్మన్ విజయభాస్కర్, మాజీ మండల ఉపాధ్యక్షుడు సిద్ధక రామచంద్రారెడ్డి, నాయకులు వెంకటేష్, గురుమూర్తి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పుల్లంపేటలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి -పుల్లంపేట

పారిశుధ్య నిర్వహణలో రాజీ పడేది లేదని పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణ పరిధిలో సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించారు. చెత్తను తొలగించడంతో పాటు వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం నుంచి శీతాకాలం ప్రారంభమైందన్నారు. నెమ్ము వాతావరణ పరిస్థితులు ఉండడం వలన ఈగలు, దోమలు అధికమై వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముందస్తు జాగ్రత్తలు చేపట్టడం జరుగుతోందని తెలియజేశారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మించాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పారిశుధ్యం పైన ప్రధాన దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించగలుగుతారని అన్నారు. ఇంటి ముందు మురుగు, నీటి నిల్వలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

కార్తీక వన మహోత్సవం

ప్రజాశక్తి-పీలేరు

కార్తీక మాసం సందరరేగా బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన మహొత్సవం వైభవంగా జరిగింది. ఆదివారం పీలేరు మండలం, శివరామపురంలో వెలసిన శ్రీశ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో బ్రాహ్మణ సేవా సంఘం ఈ కార్తీక వన మహొత్సవ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం, గణపతి హొమం, రుద్ర హొమం, పూరా?హుతి, మంగళహారతి, శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణోత్సవ కార్యక్రమాలను వేద పండితులు అత్యంత వైభవంగా చేశారు. అనంతరం సంఘ సర్వ సభ్య సమావేశం జరిపి, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. చివరగా గార్గేయ నదిలో కార్తీక దీపోత్సవం జరిగింది. పీలేరు, పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో బ్రాహ్మణ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు తెనాలి శేషగిరిరావు, కార్యదర్శి ఉద్యా ఫణీంద్ర శర్మ, తెనాలి రామ సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, మయూర్ నాథ్, శ్రీధర్, నాగ సురేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతో బలిజల అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - లక్కిరెడ్డిపల్లి

ఐక్యతతోనే బలిజల అభివృద్ధి సాధ్యమనీ టిటిడి మాజీ పాలక మండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం రవీంద్రనగర్ నవ్యాంధ్ర బలిజ సంఘం లక్కిరెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ అన్ని వర్గాల వారితోపాటు బలిజ వర్గం అభివృద్ధిలో మాత్రమే ఉందని పేర్కొన్నారు. బలిజలంతా ఐక్యతతో పోరాటం చేసి సంపాదించుకోవాలని తెలిపారు. బలిజలు చాలామంది ఆర్థిక సామాజికంగా ఎనుకబడి ఉన్నారని వారిని అభివృద్ధి బాటలో నడిపించాలని పేర్కొన్నారు రాజకీయ రంగంలో బలిజ సంఘం తరపున సహాయ సహకారాలు అందించాలన్నారు. బలిజల రాజకీయ ఎదుగుదల కోసం సంఘం సంఘం కృషి చేయాలని కోరారు. సంఘానికి ఎప్పుడూ తమ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. అందరూ సంఘం కృషి చేయాలని ఆకాక్షంచారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రాధాకృష్ణ, నారాయణ, శివ, నర్సింగ్ కాలేజ్ మన్నూరు భాస్కర్, వీరభద్ర కాలేజ్ కరస్పాండెంట్ రాజశేఖర్, తుపాకుల చంద్ర, చక్రాల వెంకటప్రసాద్, లక్కిరెడ్డిపల్లి నవ్యాంధ్ర బలిజ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రారంభమైన తారురోడ్డు రోడ్డు పనులు

రూ.23 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు

ప్రజాశక్తి - బి.కొత్తకోట

బి.కొత్తకోట-శంకరాపురం రోడ్డు మార్గము సంతరించుకోనుంది. రెండు వరుసల తారురోడ్డు నిర్మాణం కొరకు రూ.23 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు మాజీ ఎంపిపి పాగొండ ఖలీల్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బి.కొత్తకోట-శంకరాపురం రోడ్డు ఇక్కడి ప్రజల మూడు దశాబ్దాల కలన్నారు. గతంలో ఎంతో మంది ఎమ్మెల్యేలుగా పనిచేసినప్పటికీ దీని నెరవేర్చలేక పోయారన్నారు. ఆ కలను ప్రస్తుత ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సాకారం చేస్తున్నారని కొనియాడారు. మండల ప్రజలు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ సంక్షేమ కార్యక్రమాలతో నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే అని కొనియాడారు. ఈ రోడ్డు పూర్తయితే ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. మండలంలో ఏ సమస్య వచ్చినా సత్వరమే స్పందించి పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ చూపడం అభినందనీయమన్నారు. 2023 ఫిబ్రవరి నాటికి రోడ్డు నిర్మాణాన్ని పూర్తవుతందన్నారు.

కమ్మేసిన పొగ మంచు

ప్రజాశక్తి - వీరబల్లి

ఆరు రోజుల నుంచి వీరబల్లి మండలాన్ని భారీగా పొగ మంచు కమ్మేసింది. ఉదయం 8:30 గంటలవుతున్నా పొగ మంచు వీడలేదు. ఎండ కూడా రాకపోవడంతో వృద్ధులు, స్కూల్ విద్యార్థులు, చిన్నపిల్లలు, వాహనదారులు కొంచెం ఇబ్బందులు పడ్డారు. రోడ్లను పొంగమంచు కమ్మేయడంతో రోడ్డుపై ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రైతులు పశువులను మేపేందుకు వెళ్లే సమయంలో చలికి వణికి పోతున్నారు. విపరీతంగా కురుస్తున్న ఇలాంటి పొగముంచు వల్ల మామిడి తోటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

మురుగు కాలువల్లేక ఇబ్బందులు

ప్రజాశక్తి - వీరబల్లి

మండలంలోని డి.రాచపల్లి పంచాయతీ పెద్దమాదిగపల్లెలో డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. తూర్పు రోడ్డుకు తాగునీటి బీరు నుంచి నీటి ట్యాంకు వరకు మురుగు కాల్వ లేకపో వడంతో రోడ్డుపై నీరు నిల్వ ఉంటోంది. వర్షం పడితే రోడ్డుపైనే నీరు నిలిచి నీటిమడుగుల తయారైతుంది. తాగునీటి బోరు నుంచి రోడ్డంతా బురదగా మారింది. కాల్వ కోసం అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు మార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. రోడ్డుపైన నీరు నిలిచి ఉండడం వల్ల దోమలు వృద్ధి చెంది జ్వరాలు వస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు. ఒకవైపు అధికారులు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని చెబుతున్నారని, మరో వైపు డ్రెయినేజీ లేక రోడ్లపై, ఇళ్ల సమీపంలో మురుగునీరు నిల్వ ఉంటోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామానికి డ్రెయినేజీ కాలువను ఏర్పాటు చేయాలని కోరారు.

మురుగు కాలువల్లేక బురదమయంగా మారిన రోడ్డు

క్రైం కార్నర్

వరకట్న వేధింపులపై కేసు నమోదు

నిమ్మనపల్లి: అదనపు వరకట్నం వేధింపులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఫాతిమా తెలిపారు. మండల పరిధిలోని ముష్టూరు పంచాయతీ దిగవపల్లికు చెందిన శ్రీనివాసులు భార్య చెన్నం నాగరాణి తన భర్త శ్రీనివాసులు, అత్తమామలు కాంతమ్మ, చలపతి కలసి అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని, మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థి ఆత్మహత్య కేసులో నిందితుడు అరెస్టు

తంబళ్లపల్లి: డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన నిందితుడు గణేష్‌రెడ్డిని అరెస్టు చేశామని ఎస్పి శోభారాణి తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ మండలంలోని కొత్తపల్లికి చెందిన వెంకటరమణారెడ్డి కుమార్తె అపర్ణను ప్రేమించాలని నిందితుడు వేధిస్తుండటంతో ఆమె ఈ నెల 8న ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. మృతురాలి తండ్రి వెంకటరమణారెడ్డి ఫిర్యాదు మేరకు నిందితుడు గణేష్‌రెడ్డి మరో వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. నిందితుడిని అరెస్టు చేసి స్థానిక కోర్టులో హాజరుపర్చామన్నారు. న్యాయమూర్తి నిందితునికి 14 రోజులు రిమాండ్ విధించడంతో తీసుకొచ్చి మదనపల్లి సబ్ జైల్‌కు తరలించామని పేర్కొన్నారు. ఈ కేసులో తప్పించుకు తిరుగుతున్న మరో నిందితుని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని చెప్పారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

నిమ్మనపల్లి: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు వెంకట రమణారెడ్డి(60) చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 9వ తేదీన ఆయన రోడ్డు ప్రమాదానికి గురయ్యారని తెలిపారు. తలకు తీవ్ర గాయం కావడంతో తిరుపతిలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ నవయుగనాథ్ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ములకలచెరువు: పిటిఎం మండలంలోని కుమ్మరవాండ్లపల్లి సమీపంలో ఆదివారం ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఇద్దరికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. మద్దయ్యగారిపల్లికి చెందిన మహేష్, రమనప్పమల్లెకు చెందిన రామకృష్ణ పిటిఎంకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. స్థానికులు 108కు సమాచారం అందించి బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భూ తగాదా.. అన్నదమ్ముల ఘర్షణ

కలికిరి: భూతగాదాలతో తమ్ముడి కుటుంబంపై, అన్న దాడి చేసిన సంఘటన మండలంలోని దిగువ కంభంవారిపల్లిలో ఆదివారం చోటు చేసుకుంది. ఆదివారం ఎఎస్ఐ మధుసూదనాచారి మాట్లాడుతూ కంభంవారిపల్లికి చెందిన పి.చంద్రారెడ్డి, అతని భార్య కళావతి, కుమారుడు ఓబుల్‌రెడ్డి, అతని భార్య లక్ష్మి కలిసి తమ్ముడైన ఆదినారాయణరెడ్డిపై దాడి చేశారని పేర్కొన్నారు. ఆదినారాయణరెడ్డి భార్య చంద్రమ్మ, కుమార్తె వాణిలపై కొడవలి, కట్టెతో దాడి చేసి గాయపర్చారని తెలిపారు.గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కలికిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారని చెప్పారు. చికిత్స అనంతరం చంద్రమ్మ ఫిర్యాదు మేరకు చంద్రారెడ్డి, అతని కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 21 నవంబర్ 2022
5
వైఎస్ఆర్

డిప్యూటీ సిఎంకు త్రుటిలో తప్పిన ప్రమాదం

ప్రమాదంలో దెబ్బతిన్న డిప్యూటీ సిఎం కారు

ఒంటిమిట్ట : డిప్యూటీ సిఎం అంజాద్‌బాషాకు త్రుటిలో ప్రమాదం తప్పింది. జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తిరుమల పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు ఆదివారం ఉదయం కడప నుంచి కోడూరుకు కారులో బయలు దేరారు. ఒంటిమిట్ట మండలం మంటపంపల్లె దగ్గర దానాకే వెనుక నుంచి వస్తున్న ఇన్నోవా కారు డిప్యూటీ సిఎం వాహనాన్ని ఢీకొంది. వెంటనే డ్రైవర్ అప్రమత్తమై వాహనాన్ని రోడ్డు పక్కకు పోనిచ్చి ఆపారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పి ఎవరికీ గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇన్నోవా కారును వెనుక వస్తున్న లారీ ఢీకొనడంతో ముందు వెళ్తున్న డిప్యూటీ సిఎం వాహనాన్ని ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో డిప్యూటీ సిఎం వాహనం స్వల్పంగా దెబ్బతింది.

ఉపాధి అవకాశాలను
సద్వినియోగం చేసుకోవాలి

- ఎన్‌సిఎస్‌పి పోర్టల్‌తో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు శ్రీకారం
- మెగా జాబ్‌మేళాలతో ఉద్యోగ నియామకాలు వేగవంతం
- మోడల్ కెరీర్ సెంటర్లతో నిరుద్యోగులకు మెరుగైన సేవలు
- జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి పి.దీప్తి

జాబ్‌మేళాల ద్వారా ఉపాధి అవకాశాలను దక్కించుకున్న నిరుద్యోగులు చిన్న చిన్న కారణాలతో ఉద్యోగాలను వదులుకుని నిరుద్యోగులుగా మిగిలిపోవద్దు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం రిజిస్ట్రేషన్ల నమోదును ఆఫ్‌లైన్ నుంచి ఎన్‌సిఎస్‌పి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లోకి మారనుంది. దేశంలోని ఉపాధి అవకాశాల వివరాలు అందుబాటులో రానున్నాయి. నిరుద్యోగ అభ్యర్థులకు దేశంలోని ఏ ప్రాంతాల్లోని జాబ్‌మేళాలు, రిక్రూట్‌మెంట్లలోని అవకాశాలను దక్కించుకునేందుకు అవకాశం ఉంది. జిల్లా కేంద్రాల్లో మెగా స్కిల్‌హబ్‌లు, స్కిల్‌హబ్ కళాశాలల ద్వారా సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవకాశాలకు శిక్షణ ఇవ్వడం దగ్గర నుంచి ఇతర పారిశ్రామిక అవసరాలకు అవసరమైన రీతుల్లో శిక్షణ ఇచ్చే అవకాశాలు అందుబాటులోకి రాబోతున్నాయని జిల్లా ఉపాధి కల్పన అధికారి పి.దీప్తితో ప్రజాశక్తి ముఖాముఖి...

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ముఖా ముఖి..

జిల్లాలోని నిరుద్యోగుల వివరాలను తెలపండి?

జిల్లాలో సుమారు 54,558 మంది నిరుద్యోగులు ఉన్నారు. వీరిలో పురుషులు 38,121 మంది, మహిళలు 16,437 మంది ఉన్నారు.

ఎంప్లాయ్‌మెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురించి చెప్పండి?

ఆఫ్‌లైన్ తరహాలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహించే వారం. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టాం. పోర్టల్‌లో పేర్లు నమోదు చేసిన మూడు నెలల అనంతరం రిజిస్ట్రేషన్ అవుతుందని గమనించాలి.

ప్రభుత్వ ఉద్యోగాల్లో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం పాత్ర ఏమిటి?

ప్రభుత్వ ఉద్యోగాలను 1:20 శాతం ప్రకారం చాలా తక్కువ సంఖ్యలో ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయం సిఫారసు చేయడం జరిగినమాట వాస్తవమే. మారిన పరిస్థితుల నేపథ్యంలో పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా మెగా, మినీ జాబ్‌మేళాలాల ద్వారా ప్రయివేటు రంగంలో అందివచ్చిన అవకాశాలను నిరుద్యోగులను సిఫారసు చేస్తున్నాం.

జాబ్‌మేళాల ద్వారా ఎంతమందికి ఉపాధి అవకాశాలను కల్పించారు?

జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, ఎపిఎస్‌డిసి, సి.టాప్ సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో ఈ ఏడాది జనవరి నుంచి మెగా, మినీ జాబ్ మేళాలు నిర్వహిస్తున్నాం. ప్రతి నెలా మొదటి శుక్రవారం, మూడవ మంగళవారం జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నాం. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల వారీగా రొటేషన్ పద్ధతిలో నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకు జనవరి నుంచి ఆగస్టు వరకు 19 జాబ్‌మేళాలను నిర్వహించి 172 మందికి ప్లేస్‌మెంట్స్ ఇప్పించాం.

జాబ్‌మేళాలకు హాజరైన సంస్థల వివరాలేవి?

ఉపాధి కల్పన కార్యాలయం నిర్వహించిన జాబ్‌మేళాలకు టిసిఎస్, మైక్రోసాఫ్ట్, వంటి ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరై ఉద్యోగ నియామకాలు చేపట్టాం. ఇతర సంస్థలకు 558 మంది వరకు నియమితులయ్యారు. వీరిలో చాలా మంది నియమించుకున్న సంస్థల్లో పనిచేయడానికి స్థల, కాలాదుల పేర్లతో విధులకు గైర్హాజరయ్యారు. దొరికిన అవకాశాలను కనీసం మూడు, నుంచి ఆర్నెళ్లపాటు సద్వినియోగం చేసుకోవాలి. అనంతరం సీనియారిటీ రావడం ద్వారా మరింత మెరుగైన ఉపాధి అవకాశాలను దక్కించుకునేందుకు మార్గం సుగమం అవుతుంది.

మోడల్ కెరీర్ సెంటర్ల ఉపయోగాలేమిటి?

టెన్త్, ఇంటర్ ఉత్తీర్ణులైన ఉద్యోగులకు కెరీర్‌ను ఎంపిక చేసుకోవడంలోని గందరగోళానికి తెరపడుతుంది. కేంద్రం ఫేస్-1, 2, 3 దశల వారీగా ఆయా మోడల్ సెంటర్ల ఏర్పాటుకు సంబంధించి జిల్లాలను ఎంపిక చేస్తోంది. కడప జిల్లా ఫేజ్-2 కేటగిరీ కిందకి వచ్చింది. జిల్లాలోని ఉపాధి కల్పనా కార్యాలయంలో ఐటి ల్యాబ్, శిక్షణార్థులకు గ్రూప్ డిస్కస్ గదులను ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఈలెక్కన మొత్తంగా నిరుద్యోగులను పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వడానికి ఉపయోగపడుతుంది.

స్కిల్‌హబ్స్ ఏర్పాట్ల గురించి తెలపండి?

జిల్లాలోని ప్రతి అసెంబ్లీ పరిధిలో స్కిల్‌హబ్‌ను ఏర్పాటు చేస్తాం. ఫేజ్-1 కింద నాలుగు స్కిల్‌హబ్స్ ఏర్పాటు చేయడానికి అవకాశం లభించింది. కడప జిల్లా కేంద్రంలోని ఐటిఐ సెంటర్‌లో రెండు, జమ్మలమడుగు పాలిటెక్నిక్ కళాశాలలో ఒకటి, పులివెందులలో రెండు, చక్రాయపేట, వేముల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఒకటి చొప్పున బ్యాచ్‌కు 30 మందితో నిర్వహిస్తున్నాం.

స్కిల్‌హబ్ కళాశాలు ఏర్పాటు ఎప్పుడో?

ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో స్కిల్‌హబ్ కళాశాలను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కోర్సులను రూపకల్పన చేస్తాం. మెకానికల్, డిప్లమో తదితర ఆధునిక కోర్సుల శిక్షణార్థులను పారిశ్రామిక సంస్థలతో అనుసంధానం చేస్తాం. ఫలితంగా ఉపాధి కల్పనా కార్యాలయం ద్వారా మరింత మందికి ఉపాధి అవకాశాలు చేరువ అవుతాయని చెప్పవచ్చు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

- ఆటోను ఢీకొన్న లారీ
- సంఘటనా స్థలంలో ఇద్దరు .. మార్గమధ్యలో మరొకరు మృతి
- మృతుల్లో భార్యాభర్తలు, ఆటో డ్రైవర్
- వైద్యం చేయించుకుని తిరిగి వస్తుండగా కబలించిన మృత్యువు
- పోట్లదుర్తిలో విషాద ఛాయలు

భార్యాభర్తలు సిరంగి దస్తగిరి, సిరంగి సరస్వతి, ఆటో డ్రైవర్ ప్రేమ్‌కుమార్ (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - ముద్దనూరు

వారిద్దరూ భార్యభర్తలు. కూలీ పని చేసుకుని జీవనం సాగి స్తున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని జీవితాలు వారివి. రోజూ తమ రెక్కల కష్టంతో ముగ్గురి ఆడపిల్లలను పెంచి పోషిస్తున్నారు. పైగా వారు మూర్ఛవ్యాధితో బాధపడుతున్నారు. ఇద్దరూ వైద్యం కోసం ఆటోలో కొండాపురంలోని దత్తాపురం గ్రామానికి బయలు దేరి తిరిగి వస్తున్న సమయంలో వారిని మృత్యువు లారీ రూపంలో కబళించింది. దీంతో వారి పిల్లలు అనాథలయ్యారు. వారి మృతితో స్వగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల్లో మరొకరు ఆటో డ్రైవర్. జీవనోపాధి కోసం ఆటో నడుపుతుండేవాడు. ఆటోనడిపితే కానీ కుటుంబం పూటగడవని పరిస్థితి. అతనూ ఈ ప్రమాదంలో మృత్యువాత పడ్డాడు. దీంతో అతని కుటుంబం వీధిన పడంది. మృతులందరూ ఒకే గ్రామానికి చెందిన వారే. వివరాలు..

మృతిచెందిన దస్తగిరి, సరస్వతి

కడప - తాడిపత్రి ప్రధాన రహదారిలో చెన్నారెడ్డిపల్లె సమీపం వద్ద ఆదివారం ఆటోను లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడ్డారు. సిఐ మోహన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పోట్లదుర్తి గ్రామానికి చెందిన సిరంగి దస్తగిరి (47), భార్య సిరంగి సరస్వతి (39) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి ముగ్గురు ఆడప్లిలలు సంతానం. భార్య భర్తలైన దస్తగిరి, సరస్వతి అనారోగ్యం కారణంగా వైద్యం కోసం స్వగ్రామం నుంచి ఆటోలో కొండాపురం మండలంలోని దత్తాపురం గ్రామానికి వెళ్లారు. వైద్యం చేయించుకుని తిరుగు పయనమయ్యారు. అదే సమయంలో కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన లారీ గుంటూరు జిల్లా విను కొండ నుంచి రాయి లోడుతో తాడిపత్రి వైపునకు బయ లుదేరింది. ముద్దనూరులోని చెన్నారెడ్డి పల్లె వద్దకు రాగానే లారీ ఆటోను ఎదురుగా ఢీ కొట్టి ంది. ప్రమాదంలో భార్యభర్తలిద్దరూ అక్క డిక్కడే మృతి చెందారు. ముద్దనూరు ఎల్‌ఎమ్ కాంపౌండ్‌కు చెందిన ఆటో డ్రైవర్ పట్నం ప్రేమ్ కుమార్ (33) తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న సిఐ మోహన్‌రెడ్డి, ఎస్ఐ చంద్ర మోహన్ తన సిబ్బందితో హుటా హుటీనా సంఘటనా స్థలానికి చేరుకుని డ్రైవర్‌ను 108 వాహనంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఆటోలో ఇరుక్కున్న మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రేమ్ కుమార్ జీవనోపాధి కోసం పోట్లదుర్తి గ్రామంలో ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. ఇతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అనాథలైన ఆడపిల్లలు..

తల్లిదండ్రులిద్దరూ మృతిచెదండంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. పెద్దకుమార్తె పదో తరగతి చదువుకుని ఇంటివద్దే ఉంటోంది. రెండు కుమార్తె 7వ తరగతి, మూడో కుమార్తె 5 వ తరగతి చదువుతున్నారు. అమ్మానాన్నలు కూలీ పని చేసుకుని తమను చదించేవారని, వారు చనిపోడంతో ఇక తమకు దిక్కువ రంటూ వారు రోధించారు. వారి రోధనను చూపి పలువురు కంట తడి పెట్టారు.

టిటిడిలోకి సౌమ్యనాథ స్వామి ఆలయం విలీనం

ఆలయ ఆస్తులు, 90 గ్రాముల బంగారం, 90 కిలోల వెండి అప్పగింత

ప్రజాశక్తి-నందలూరు

విలీన పత్రాన్ని టిటిడి అధికారులకు అందజేస్తున్న ఎంపిపి, చైర్మన్

అన్నమయ్య జిల్లాలో ప్రసిద్ధి గాంచిన, చారిత్రాత్మక శ్రీ సౌమ్య నాథ స్వామి ఆలయం ఆదివారం శాస్త్రోత్తకంగా దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ పాలక మండలి అధ్యక్షులు అరిగెల సౌమిత్రి చంద్రనాథ్, ఎంపిపి మేడా విజయ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిటిడి అధికారులకు రాత పూర్వకంగా విలీనం చేశారు. సోమవారం నుంచి టిటిడి ఆధ్వర్యంలో నిత్య నైవేద్యాలు, ప్రత్యేక పూజలు, పూజ కైంకర్యాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా స్వామివారి వెండి, బంగారు నగలు, ఆలయ సంబంధిత వస్తువులు టిటిడి డిప్యూటీ ఇఒ నగేష్ కుమార్ కు రాతపూర్వకంగా అప్పగించారు. ఈ సందర్భంగా ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కొద్ది సంవత్సరాలుగా ఆలయం దినది నాభివృద్ధి జరుగుతోందని, 2019 నుంచి మరింత అభివృద్ధి జరగడమే కాక, అన్నదాన కార్యక్రమాలు కూడా ప్రతివారం జరుగుతున్నాయన్నారు. భక్తులు కానుకలను అందజేస్తున్నారని దీనికి సంబంధించిన నగదును స్వామి వారి ఖాతాలో జమ చేశామన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలతో పాటు, నిత్య అన్నదానం జరిగేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా దేవాదాయ శాఖ అధికారి సి.విశ్వనాథ్ మాట్లాడుతూ స్వామివారికి చెందిన సుమారు 90 గ్రాముల బంగారు నగలు, 90 కిలోల వెండి నగలు, 8 మంది సిబ్బంది, ఆలయ సంబంధిత వస్తువులను టిటిడి అధికారులకు అప్పగించామని తెలిపారు. స్వామివారి ఖాతాలోని నగదును రెండు మూడు రోజుల్లోగా టిటిడి ఆడిట్ అధికారులకు అప్పగించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఆర్ డిప్యూటీ ఇఒ గోవింద రాజులు, టెంపుల్ జనరల్ సెక్షన్ గుణ భూషన్‌రెడ్డి, దామోదర్, విజిలెన్స్ ఇన్స్పెక్టర్ సుబ్బరాజు, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ అధికారులు, టిటిడి అర్చకులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మాదన విజయ్‌కుమార్‌కు 'గురుస్పందన' అవార్డు

బద్వేలు : చెన్నకేశలంపల్లె ఉన్నత పాఠశాలలో తెలుగు సహాయకులు పనిచేస్తున్న మాదన విజయ్‌కుమార్ 'గురు స్పందన-2022' అవార్డు అందు కున్నారు. ఆదివారం కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయంలో స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ది ట్రాన్స్‌ఫర్‌మేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ బిగెన్స్ విత్ టీచర్స్' అనే కార్యక్రమంలో ఆయన అవార్డు అందు కున్నారు. ఎస్ఈఐఎఫ్ సంస్థ కడప,కర్నూలు, అనంతపురం జిల్లాలలో ఉపాధ్యాయులుగా, అధ్యాపకులుగా పనిచేస్తూ వివిధ సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములవుతున్న 75 మందిని ఎంపిక చేసి గురు స్పందన అవార్డులను అందజేసింది. అందులో భాగంగా డిఇఒ సి.దేవరాజు, సంస్థ జాతీయ ఛైర్మెన్ ఈదా శామ్యూల్ రెడ్డి చేతుల మీదుగా మాదన విజయ్‌కుమార్ అవార్డు అందుకున్నారు. తనను ఎంపిక చేసిన సంస్థ ప్రతినిధులకు ఈసందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

విజయ్ సుశీల్‌కుమార్ నామినేషన్ దాఖలు

కడప : యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నందిమండలం విజయ్ సుశీల్ కుమార్ ఆన్‌లైన్‌లో ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో యూత్ కాంగ్రెస్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై విష్ణు ప్రీతం రెడ్డి , ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, లేబర్ సెల్ జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, మహిళా నగర అధ్యక్షురాలు లావణ్య సహకారంతో పోటీ చేస్తున్నారు. జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తనకు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా విజయ్ సుశీల్ కుమార్ కోరారు.

ఎయిడ్స్‌పై అవగాహన

వల్లూరు : రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వల్లూరులోని గాంధీ సెంటర్‌లో ఆదివారం కళాజాతా బృందాల ద్వారా అవగాహన ఏ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాతా బృందం సభ్యులు కె. జయశంకర్ మాట్లాడుతూ హెచ్ఐవి నివారణ అవగాహనతోనే సాధ్యమవుతుందని చెప్పారు. హెచ్ఐవి ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ మార్గాలపై పాటల రూపంలో వివరించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. టోల్ ఫ్రీ నెంబర్ 1097 సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల బృందం సుధాకర్, రాఘవేంద్ర బాబు, జయరామయ్య, సుబ్రహ్మణ్యం, ఈశ్వరయ్య, డిఆర్‌పిఎస్ వర్కర్స్ కిరణ్ కుమారి, నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - కడప

స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా ఆశా రేఖ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కడప శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి పారిశుధ్య అవగాహన కల్పించారు. జనాలకు తడి, పొడి చెత్తల యాజమాన్యం, ప్లాస్టిక్ నివారణ మార్గాల గురించి ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కలెక్షన్ ఏజెంట్ కార్యాలయంగా కడప కార్పొరేషన్

- సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రజల మీద విపరీతమైన భారాలు వేస్తూ కలెక్షన్ ఏజెంట్ కార్యాలయంగా నగరపాలక సంస్థ మారిపోయిందని సిపిఎం నగర కార్యదర్శి రామ మోహన్ విమర్శించారు. ఆదివారం సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజల మీద భారాలు మోపడమే పనిగా అధికార యంత్రాంగం పని చేస్తోందన్నారు. ఇటీవల కాలంలో ఆక్యుపెన్సి సర్టిఫికెట్, తదితరాల పేరుతో నగరంలో దాదాపు ఏడువేల మందికి పైగా నోటీసులు అందజేశారని చెప్పారు. కొనేళ్లుగా పెం డింగ్‌లో ఉన్న పన్నులు సక్రమంగా చెల్లించలేదనే సాకుతో సామాన్య, మధ్యతరగతి ప్రజానీకాన్ని ఇబ్బందులు పాలు చేయటం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలోని ఇతర నగరాల లాగా కడప నగరం సమగ్రంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. నగర ప్రజానీకం పన్నులు చెల్లిస్తున్నప్పటికీ పూర్తి స్థాయిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలయ్యారన్నారు. నగర పాలక యంత్రాంగం నోటీసులు ఇవ్వడం, వాటి మీద వివరణ కోరడం, ఆ తర్వాత పన్నులు వేయడం, బెదిరింపులకు పాల్పడడం జరుగుతోందని వాపోయారు. ఇలాంటి పద్ధతులకు నగరపాలక యంత్రాంగం తక్షణమే స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. కడప నగర శివారు ప్రాంతాలైన తిలక్ నగర్, ఆర్‌కె నగర్, మృత్యుంజయకుంట, ముత్తరాసపల్లె ప్రాంతాల్లో రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని, వాటి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధుల కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్ర రెడ్డి, నగర కమిటీ సభ్యులు ఫరూక్ హుస్సేన్, ఓబులేసు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్న డాక్టర్ సోహెల్

సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో డాక్టర్ సోహెల్

కడప అర్బన్ : నగరంలోని రిమ్స్ రోడ్డులో ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామిని వైసిపి నాయకులు డాక్టర్ సోహెల్ దర్శిం చుకున్నారు. ఆదివారం ఆలయ చైర్మన్ రామచంద్రయ్య ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చే శారు. ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. బలిజ ఉద్యోగుల సంక్షేమ సంఘం నిర్వహించిన కార్తీక వనభోజన మహోత్సవానికి సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు చిన్నంశెట్టి మురళీ, ప్రతాప్, మాలేశివ, రామచంద్రయ్య, లోకయ్య శెట్టి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

'గానుగపెంట'కు జాతీయ సాహితీ సేవా పురస్కారం

ప్రజాశక్తి - కడప అర్బన్

కడపజిల్లాకు చెందిన ప్రముఖ సాహితీవేత్త, మహా కవయిత్రి మొల్ల సాహితీపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, భారత రాష్ట్రపతి అవార్డ్ గ్రహీత విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు కు జాతీయ సాహితీ పురస్కారం ప్రదానం చేశారు. ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 'మల్లెతీగ' సాహిత్య సేవా సంస్థ ఆదివారం నిర్వహించిన జాతీయ సాంస్కృతిక మహోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ తెలుగు, సాంస్కృతిక అకాడమీ చైర్మన్ డాక్టర్ నందమూరి లక్ష్మీ పార్వతి చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. రూ. 10,116 పారితోషికాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కలిమిశ్రీ, చొప్పా రాఘవేంద్ర శేఖర్, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పారాజు వెంకటేశ్వర్లు, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు బిక్కి కృష్ణ, ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ కమీషనర్ శామ్యూల్ జోన్ దాన్ వల్లూరు ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు.

24న సమాచార శాఖలో పాత ఫర్నీచర్ వేలం

కడప : సమాచారశాఖ ఆధ్వర్యంలో ఈనెల 24న పాత ఫర్నీచర్ వేలం వేయనున్నట్లు జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి పి. వేణుగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కడప సమాచార పౌర సంబంధాల శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుల నుంచి ఆదేశాలు అందాయన్నారు. ఉదయం 11 గంటలకు స్థానిక కలెక్టరేట్ ఓ - బ్లాకులోని సమాచార, పౌర సంబంధాల శాఖ , జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి కార్యాలయం ఆవరణలో పాతబడిన ఫర్నీచర్, కుర్చీలు , టేబుళ్లు , ఐరన్ ర్యాక్స్ తదితరాలను ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో వేలం వేస్తారన్నారు. సంబంధించి మరింత సమాచారం కోసం 9121215360, 9121215310లలో సంప్రదించాలని కోరారు.

'షెడ్యూల్డ్ కులాల' నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కడప సిటి.

షెడ్యూల్డ్ కులాలు హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కాటమాల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఇంజేటి నాగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి.వరపుత్ర, జిల్లా కోశాధికారిగా ఎస్.నాగేష్, ఉపాధ్యక్షులుగా బి.పెంచలయ్య, వై.సుబ్బరాజు, జిల్లా జాయింట్ సెక్రటరీలుగా జె.కొండయ్య, ఎం.సుబ్బారాయుడు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.ఈశ్వరయ్య, జిల్లా ఎడ్యుకేషన్ సెక్రటరీగా ఎల్.ఈశ్వరయ్య, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా ఎస్.రాజేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

విజేతకు బహుమతి ప్రదానం చేస్తున్న డిప్యూటీ సిఎం

విద్యార్థులు విద్యతోపాటు విజ్ఞానం, లోకజ్ఞానం పెంపొందించుకునేందుకు తప్పక గ్రంథాలయాలకు వెళ్లాలని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ఎస్.బి అంజాద్ బాషా పేర్కొన్నారు. .ఆదివారం వై.ఎస్.ఆడిటోరియంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎల్.ఉషారాణి అధ్యక్షతన 55వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ జ్ఞానబండాగారాలు గ్రంథాలయాలేనని, వాటి ద్వారా విద్యార్థులు తమ మేధాశక్తిని పెంచుకోవాలని చెప్పారు. ఎంతోమంది మహానుభావుల, జ్ఞానం ఒకరి సొత్తు కాదని అన్నారు. మేయర్ సురేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు తమ మేధాశక్తిని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలకు వెళ్లాలని అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయాలకు వెళ్ళే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం రాకముందే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఉద్యమకారులు గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేశారని చెప్పారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఎపిఎస్ఆర్‌టిసి చైర్మన్ మల్లికార్జున రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, అపస్మా రాష్ట్ర అధ్యక్షులు పివి రమణరెడ్డి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి అమీరుద్దీన్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలు హేయం


మాట్లాడుతున్న అప్జల్‌ఖాన్

కడప : సభ్య సమాజం తలదించుకునేలా ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు దూషణలకు దిగడం దారుణమని వైసిపి రాష్ట్ర కార్యదర్శి అప్జల్‌ఖాన్ అన్నారు. స్థానిక తన కార్యాలయంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గో బ్యాక్ అంటూ విద్యార్థులు న్యాయ వాదులు, ప్లకార్డులు ప్రదర్శిస్తే చంద్రబాబు సహనం కోల్పోయి బజారు రౌడీల మాట్లాడడం సరికాదని అన్నారు. రాజకీయాల్లో 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే పెద్దమనిషి మాట్లాడిన మాటలు చూసి జనం విస్తుపోతున్నారన్నారు. ఆయన చేసిన తప్పు తెలుసుకుని ఇప్పటికైనా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు

కడప అర్బన్ : రెడ్డిసేవాసమితి 2022-23 విద్యా సంవత్సరానికి ప్రతిభావంతులైన పేద రెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు ఉపకార వేతనలు అందజేస్తుందని రెడ్డి సేవా సమితి అధ్యక్షులు లెక్కల కొండారెడ్డి ఒక ప్రకటన తెలిపారు. షరతుల ప్రకారం ఉపకారవేతనాలు ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థిని విద్యార్థులు రెడ్డిసేవాసమితి కార్యాలయంలో ఉపకారవేతనాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులు ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు రావాలన్నారు. ప్రతి సంవత్సరమూ రూ.25 వేలు అందజేస్తామన్నారు. దరఖాస్తులు డిసెంబర్ 20 లోగా అందజేయాలన్నారు.

చెత్త వేరు చేసే పద్ధతిపై అవగాహన

కడప : స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా 48వ డివిజన్ కృపా కాలనీలో న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, శాంతమ్మ, వాలంటీర్ పి.రవితేజ ఆధ్వర్యంలో ఆదివారం చర్చిలో ప్రార్థనల అనంతరం వచ్చిన వారికి ఇంటిలోని వ్యర్థాలు తడి,పొడి చెత్తను వేరు చేసే పద్ధతిపై అవగాహన కల్పించారు. చిన్ననాటి నుంచే పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రోజా, ఏ.అగస్టిన్, లీలావతి, సుగుణమ్మ పాల్గొన్నారు.

ఐకమత్యంతో ముందుకు సాగాలి

- తొగటవీర క్షత్రియుల సంక్షేమ సంఘం నాయకులు

ప్రజాశక్తి - కడప

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

తొగటవీర క్షత్రియులు ఐకమత్యంతో ముందుకు సాగానలి సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఆది వారం సంఘం కడప నగర శాఖ ఆధ్వర్యంలో కడప నగర శివారులోని కనుమలోపల్లి వద్ద ఉన్న 108 శివలింగాల మహా లింగేశ్వర స్వామి సన్నిధిలో కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చిన్న పిల్లలకు ఆటపాట పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరస్పరం ఒకరినొకరు సహకరించుకుంటేనే మనుగడ సాధ్యమవుతుందని, సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా రాణించి రాజ్యాధికారంలో భాగ్యస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా వెనుకబడిన కులబాంధవులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని పేర్కొన్నారు. అనంతరం ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. చివరిగా సంఘం 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కడప నగర శాఖ అధ్యక్షులు కళ్యా సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సుంకర రామచంద్రుడు, కోశాధికారి టేకూరి సుదర్శన్, సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పల్లా శేషయ్య , జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ, తిరుపతి కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ అంబటి మురళిమనోహర్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గోవిందు నాగరాజు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి సంక్షేమ హాస్టల్ పోరుబాట

పోస్టర్ ఆవిష్కరిస్తున్న టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

కడప అర్బన్ : సంక్షేమ హా స్టల్‌లో విద్యార్థుల సమ స్యల పరిష్కారం కోసం టిడిపి, టిఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీలు పోరు బాట పట్టను న్నాయని టిఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రణవ్‌గోపాల్, మాసాపేట శివ పేర్కొన్నారు. ఆది వారం టిడిపి కార్యాల యంలో పోరుబాట పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఈనెల 21 నుంచి 31 వరకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాటి అమర్ నాథ్ రెడ్డి, కడప పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు అప్జల్, కడప నగర అధ్యక్షుడు అనిల్, కడప పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ విశ్వనాథ్, కడప నగర ప్రధాన కార్యదర్శి అరుణ్, కె.నాగార్జున బిల్లా నవీన్, కార్యనిర్వాహక కార్యదర్శి, ఉపేంద్ర, నగర నాయకులు, పాల్గొన్నారు.

కలిసికట్టుగా సమస్యలు పరిష్కరించుకుందాం

మాట్లాడుతున్న దుర్గాప్రసాద్

కడప అర్బన్ : బలిజలు ఐక్యంగా ముందుకు వెళదామని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం రామచంద్రయ్య కాలనీలో బలిజ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు ఐక్యంగా పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు. పాలెం వంశీకృష్ణ ఎదుర్కొంటున్న సమస్యను కలిసికట్టుగా పరిష్కరించుకుందామని తెలిపారు. విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో బలిజల జనాభాను బట్టి రిజర్వేషన్లు పదవులు సాధించుకుందామని చెప్పారు. వనభోజనం మహోత్సవంలో నాయకులు దుర్గాప్రసాద్, హరి ప్రసాద్, 1104 రమణ, సుంకర శ్రీనివాస్, పాలెం వంశీకృష్ణ, మస్తాన్ రావు, యోగా రాయల్, చెన్నంశెట్టి మురళి, ప్రతాప్, పలువురు ప్రముఖులు ప్రసంగించారు.

విభిన్న ప్రతిభావంతులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

రైడ్స్ చైల్డ్ లైన్ 1098 ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతుల బాలలకు ఆట పాట పోటీలను నిర్వహించారు. ఆదివారం పట్టణ పరిధిలోని సెయింట్ ఆన్స్ మనోవికాస కేంద్రంలో పోటీలను నిర్వహించి, ప్రతిభ సాధించిన వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా చైల్డ్ లైన్ మెంబర్ మంజులవాణి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల బాలలను ఎవరైనా చులకనగా చూసిన, దుర్భాషలాడినా బాలల సంరక్షణ నెంబర్ 1098ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ మనోవికాస కేంద్రం ఉపాధ్యాయులు, చైల్డ్ లైన్ కో - ఆర్డినేటర్ జోసెఫ్, సభ్యులు భవాని పాల్గొన్నారు.

ప్రతిభ సాధించిన వారికి బహుమతి అందిస్తున్న సభ్యులు

రేపు చాపాడు మండల సమావేశం

ప్రజాశక్తి - చాపాడు

మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపిపి టి.లక్షుమయ్య అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి హాజరవుతారని తెలిపారు. మండలస్థాయి అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు. ప్రజాప్రతినిధులు తమ ప్రాంత ప్రజా సమస్యలను సభ దృష్టికి తేవాలన్నారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు మాత్రమే హాజరుకావాలన్నారు. మహిళల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అనుమతి లేదన్నారు. ఈ విషయాన్ని గమనించాలని ఎంపిడిఒ కోరారు.

వెండి ఆభరణాల వితరణ

ప్రజాశక్తి - వేంపల్లె

శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన ఎద్దుల కొండ్రాయుడికి వెండి ఆభరణాలను దాతలు అందజేశారు. ఆదివారం ప్రొద్దుటూరుకు చెందిన సోమా శ్రీరాములు అనే భక్తుడు స్వామికి 320 గ్రాముల వెండితో చేసిన కంఠాభరణం, హృదయ లక్ష్మి ఆభరణాలను ఆలయ చైర్మన్ కురాకుల వెంకటేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులకు ఆలయం తరుపున ప్రత్యేక పూజలు చేసి సన్మానించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఆలయ పాలక మండలి సభ్యుడు అరవింద్, అర్చకుడు హరి ప్రవీణ్, ఆలయ సిబ్బంది దాసిరెడ్డి పాల్గొన్నారు.

వెండి ఆభరణాలు అందజేస్తున్న దాత శ్రీరాములు

శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని సిఐ వెంకటేశ్వర్లు కోరారు. ఎస్‌పి ఆదేశాలు మేరకు ఆదివారం వేంపల్లెలోని రాజీవ్‌నగర్ కాలనీలో వాహనాలను, ఇళ్లను సిఐ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. పనులకు వెళ్లే కూలీలకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రజలు సురక్షితంగా ఉండేందుకు పోలీసులు రక్షణగా ఉన్నట్లు సిఐ పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాల గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. రాజీవ్‌నగర్ కాలనీలో ప్రతి ఇంటిని తనిఖీ చేసి వారు చేస్తున్న జీవన ఆర్థిక విధానాలను తెలుసుకున్నామని తెలిపారు. కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆటోల్లో ఎక్కువ మందిని ప్రయాణికులను వేసుకొని వెళ్లరాదని ఆటో యజమానులకు సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ తిరుపాల్ నాయక్, పోలీసులు పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న సిఐ వెంకటేశ్వర్లు, పోలీసులు

సంత నిర్మాణ పనులు ముమ్మరం

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)

మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని గగ్గితిప్ప వద్ద రూ.1.15 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న మైదుకూరు పశువుల సంత నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. దీనిపై ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. నిర్మాణ పనులు వేగవంతం చేయించారు. ప్రహరీ నిర్మాణ, గ్రౌండ్ లెవెల్ పనులు దాదాపు పూర్తికావచ్చాయి. త్వరతిగతిన పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు, కాంట్రాక్టర్లను ఇప్పటికే ఆదేశించారు. త్వరలో నూతన సంతనుప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మైదుకూరు నుండి గగ్గితిప్ప వద్దకు సంత తరలింపు జరిగితే ప్రస్తుతం సంత ఉన్న ప్రాంతంలో మార్కెట్, ఇతర అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టే అవకాశం ఉంది. పశువుల సంత ప్రారంభమైతే పశువుల వ్యాపారులకు, నిర్వాహకులకు ఉపయోగకరంగా ఉంటుందని పలువురు భావిస్తున్నారు. నంద్యాల రోడ్డులో ట్రాఫిక్ సమస్య పూర్తిగా పరిష్కారం కానుంది.

పూర్తికావచ్చిన పశువుల సంత ప్రహరీ

శిథిలావస్థలో ఆర్అండ్‌బి అతిథిగృహం

- విషపురుగులకు నిలయం.. రోగాల బారిన స్థానికులు

సాగరాన్ని తలపిస్తూ, ఎండిన చెట్లతో దర్శనమిస్తున్న ఆర్అండ్‌బి అతిథిగృహం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక ముద్దనూరు రోడ్డులోని ఆర్అండ్‌బి శాఖ అతిథిగృహం శిథిలావస్థలో ఉంది. నిరుపయోగంగా ఉంది. ఎన్నో దశాబ్దాల క్రితం ఇక్కడ అతిథిగృహం నిర్వహణలో ఉండేది. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వాలు వీటి నిర్వహణ పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నడంతో అవి క్రమేణా శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ అతిథిగృహానికి గొప్ప చరిత్రే ఉంది. గొప్ప రాజకీయ ఉద్దండులు, సినీ నటులు, ఉన్నతాధికారులు ఇక్కడ బస చేశారు. రెండుమూడేళ్లుగా కురుస్తున్న భారీ వర్షాలకు అతిథి గృహం సగం వరకు నీట మునిగింది. ముద్దనూరు రోడ్డు అభివృద్ధిలో భాగంగా ఎత్తు పెరగడంతో అతిథిగృహం తగ్గుకుగా మారింది. ఫలితంగా ఇక్కడి వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు మార్గం లేదు. ఆ ప్రాంతం వర్షపునీరు నిల్వతో సాగరాన్ని తలపిస్తోంది. విషపురుగులకు ఆవాసంగా మారింది. ముఖ్యంగా పాములు అధిక సంఖ్యలో ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా దోమలకు ఇతరత్రా క్రిమికీటకాలకు ఆవాసంగా తయారైంది. వీటి వలన చుట్టు పక్కల నివాస ప్రజలు రోగాల పాలవుతున్నారు. ప్రస్తుతం ఇందులో కాలుమోపెందుకు కూడా వీలు లేకుండా ఉంది. ఇక్కడి చెట్లు నీరు అధికమై కుళ్లిపోయాయి. మహావృక్షాలు సైతం నిట్ట నిలువునా కుళ్లిపోయి నిర్జీవంగా దర్శనమిస్తున్నాయి. అతిథిగృహ ప్రాంగణంలో మట్టిని చదును చేసి, వ్యర్థాలను బయటకు తరలించాలి. వర్షపునీటిని ముద్దనూరు రోడ్డులోని ప్రధాన కాలువలోకి వెళ్లేలా ప్రహరీకి రంధ్రాలను ఏర్పాటు చేస్తే ఫలితం ఉంటుందని పలువురు సూచిస్తున్నారు. ఆ మేరకు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు కానీ ఆలోచించే దాఖలాలు లేవు. ఎంతో విస్తీర్ణం కలిగిన కోట్లు విలువైన స్థలం నిరూపయోగంగా మారడం దురదృష్టకరం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వర్షపునీరు బయటికి వెళ్లేందుకు మార్గాలను అన్వేషించాల్సి ఉంది. అతిథిగృహాన్ని మళ్లీ అందుబాటులోకి తేవాలని ఎర్రగుంట్ల ప్రాంతవాసులు కోరుతున్నారు.

నివేదికలు పంపుతున్నాం

ఎర్రగుంట్ల ఆర్అండ్‌బి అతిథిగృహ పరిస్థితిపై అధికారుల సమావేశం జరిగింది. తొందరలోనే అతిథి గృహాన్ని సందర్శించి, స్థితిగతులు తెలుసుకుంటాం. ఆ మేరకు నిధుల మంజూరుకు నివేదికలు పంపుతాం.

- డివి నరసింహారెడ్డి, ఇఇ, ఆర్అండ్‌బి, ప్రొద్దుటూరు

విజ్ఞాన సంపదను దోచుకెళ్లలేరు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

విజ్ఞానం అనే సంపదను ఎవరూ దోచుకెళ్లలేరని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా పట్టణ ప్రథమ పౌరులు శాసనసభ్యులు రాచమల్లు, ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీదేవమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పుస్తక జ్ఞానం, విజ్ఞానం, సంపద విజ్ఞానం అనే సంపదను ఎవరూ తీసుకెళ్లలేరని, పంచుకోలేరని తెలిపారు. పుస్తకం మంచి మిత్రుడుగా ఆయన అభివర్ణించారు. దినపత్రికలు చదవడం వలన భాషాభివృద్ధి చెందుతుందన్నారు. ఆంగ్లం బాగా చక్కగా మాట్లాడగలుగుతారని తెలిపారు. చదివేటప్పుడు పదాలు అర్థం చేసుకొని చదవాలని సూచించారు. ప్రపంచాన్ని జయించే ఆయుధం గ్రంథాలయాల్లో ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలోఎర్రగుంట గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ త్రివిక్రమ్‌రెడ్డి, వైవిఎస్ఎన్‌జిహెచ్ మునిసిపల్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశిరెడ్డి ప్రసాద్ రెడ్డి, గ్రంథాలయ అధికారి తిరుపతమ్మ, గజ్జల వెంకటేశ్వరరెడ్డి, ఎస్‌జిటి ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, జన విజ్ఞాన వేదిక కన్వీనర్ చంద్రశేఖరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠకులు, గ్రంథాలయ హెల్పర్ గంగాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ఆలయ ప్రతిష్టను దెబ్బతీయొద్దు : డిఎల్

విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని పుల్లూరు సమీపాన ఉన్న నాగనాథేశ్వర ఆలయ ప్రతిష్టను దెబ్బతీయవద్దని మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం ఆలయం ఆదాయ వనరుగా మారిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. కార్తీక మాసం నాలుగో సోమవారం సందర్భంగా నిర్వహించే బండలాగుడు పోటీల ఏర్పాట్లను ఆదివారం ఆయన పర్యవేక్షించారు. నాగనాదేశ్వర ఆలయ నిర్మాణ ప్రదాతలు గంగవరం రామిరెడ్డి వంశస్తులు ఏళ్ల తరబడి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. తాను మంత్రిగా, ఎమ్మెల్యే హయాంలో ఆలయ అభివృద్ధికి ఎన్నో చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చే భక్తులకు సులభ దర్శన భాగ్యం కల్పించడంతోపాటు వసతులు ఉండేవని, ప్రస్తుతం స్వామి దర్శనం భారంగా మారిందన్నారు. అంతేకాక ప్రతి సేవకు ధరలు నిర్ణయించారని పాలకవర్గ చైర్మన్ ఆలయాన్ని వ్యాపారమయంగా మార్చుకున్నారని ఆగ్రహించారు. భక్తుల వసతులపై దృష్టి కల్పించాల్సిన ఆలయ అధికారులు, పాలకవర్గం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యే ఆలయ అభివృద్ధికి కృషి చేయాల్సింది పోయి అవినీతిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో భూ కబ్జాలకు పాల్పడుతూ అవినీతికి అలవాటు పడ్డారని ఆరోపించారు. ఆలయ చైర్మన్ అభివృద్ధి పేరుతో చందాలను వసూలు చేసి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఏళ్ల తరబడి గంగవరం వంశస్తులు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నా, వారిని అభివృద్ధి పనుల్లో భాగస్వాములను చేయకుండా ఉండడం సరి కాదన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి రానున్న రోజుల్లో అవినీతిపరులకు బుద్ధి చెప్పాలని డిఎల్ హితవు పలికారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ గంగవరం ఆదినారాయణరెడ్డి, డిఎల్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోలీసుల ముందస్తు చర్యలు

కార్తీక నాలుగో సోమవారం సందర్భంగా ఏర్పాటు చేయనున్న బండలాగుడు పోటీలు ఆసక్తికరంగా, ఉత్కంఠంగా మారాయి. ఇరు పార్టీల వారు బండలాగుడు పోటీల నిర్వహణకు చర్యలు చేపట్టడంతో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. మైదుకూరు రూరల్ సిఐ నరేంద్రారెడ్డి, ఎస్ఐ కుల్లాయప్ప నాగ నాధేశ్వర కోనకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మాజీ మంత్రి డిఎల్ వర్గానికి చెందిన వారు బండలాగుడు పోటీలకు చర్యలు చేపట్టగా పోలీసుల సంఘటన స్థానానికి చేరుకొని నిర్వాహకులకు సూచనలు చేయడంతోపాటు అభ్యంతరాలు వ్యక్తపరిచారు. రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా బండలాగుడు పోటీలు ఏర్పాటుకు పోలీసులే చర్యలు తీసుకోవాలని డిఎల్ వర్గం పోలీసును కోరింది. శాంతియుతంగా జరిగేందుకు నాయకులు, ప్రజలు సహకరించాలని పోలీసులు కోరుతున్నా ఇరువర్గల వారు అంగీకరించేలా లేకపోవడంతో పోలీస్‌లు నచ్చజెప్పేందుకు ప్రయత్నిస్తున్నా మార్పు కనిపించక పోవడంతో ప్రత్యేక దళాలను రప్పించేందుకు చర్యలు చేపట్టినట్లు సమాచారం.

ఏ ఒక్క వర్గానికీ న్యాయం జరగడం లేదు : భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

వైసిపి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగడం లేదని తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. మునిసిపాలిటీ పరిధిలోని బిసి కాలనీలో ఆదివారం ఆయన బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన యువకులు, మహిళలు, నాయకులతో కలిసి ప్రతి ఇంటికి తిరిగారు. ఈ ప్రాంత అభివృద్ధికి గతం చంద్రబాబు స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం శంకుస్థాపన చేశారన్నారు. అయితే ప్రస్తుత పాలకులు ఆ స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తిగా తుంగలో తొక్కి గొప్పలు చెప్పుకుంటూ భూమిపూజ చేశారన్నారు. అలాగే పెరిగిన ఛార్జీలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. భవిష్యత్‌లో రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి, వేయించాలని ఆయన కోరారు. తనను ఎమ్మెల్యేగా, చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, జమ్మలమడుగు టిడిపి అధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డి, నవనీశ్వర్‌రెడ్డి, రాయల్ కిరణ్, చంద్ర, నాగేంద్ర, ఓబులేసు, దేవమ్మ, మధు, ఐజయ్య, బూషి, మహేంద్ర, గురప్ప, రామ్మోహన్, ఆల్రైట్, భాస్కర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న భూపేష్‌రెడ్డి

అన్నదానం గొప్పది

- మిట్టా భాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి - కొండాపురం

దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని నమ్మిన వ్యక్తి మిట్టా భాస్కర్ రెడ్డి. మండలంలోని తాళ్ళప్రొద్దుటూరు గ్రామానికి చెందిన మిట్టా మల్లారెడ్డి వంశీయులు, ప్రముఖ కాంట్రాక్టరు మిట్టా భాస్కర రెడ్డి. ఆయన శివభక్తుడు. తాళ్ళ ప్రొద్దుటూరు సమీపాన పెన్నా నదికి ఉత్తరం వైపున పుణ్య క్షేత్రమైన శ్రీ బాలమల్లేశ్వర కోన (బాలప్పకోన) ఉంది. ఈ కోనలో తాళ్ళప్రొద్దుటూరు గ్రామానికి చెందిన మిట్టా మల్లారెడ్డి (ఆనాటి సర్పంచు) దాదాపు 80 సంవత్సరాల క్రితం ఈ స్వామి వద్ద అఖండ దీపం వెలిగించి అన్నదానం కార్యక్రమం ప్రారంభిం చారని భాస్కర్ రెడ్డి తెలిపారు. ఆనాటి నుండి నేటి వరకు ఆ స్వామికి యధావిధిగా పూజాది కైంకర్యాలు మిట్టా వంశీయుల ఆధ్వ ర్యంలో జరుగుతున్నాయి. గత 15 సంవత్సరాల నుండి మిట్టా భాస్కర్ రెడ్డి లక్షలాది రూపాయలు తన సొంత నిధులతోపాటు మిట్టా వంశీయులు, భక్తుల సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. 15ఏళ్లుగా కార్తీక మాసంలో కోనలో నిత్య అన్నదానం చేస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రతి ఏడాది కార్తీక మాసంలో దాదాపు10 వేల మంది భక్తులు వస్తూ ఉంటారు. ఈ ఏడాదికూడా గత మూడు సోమవారాల్లో దాదాపు 6వేల మంది భక్తులు హాజరయ్యారని ఆయన తెలిపారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో దాదాపు 3వేల నుండి 4వేల మంది వచ్చే అవకాశం ఉన్నందున ఆ మేరకు భోజన వసతి కల్పించినట్లు భాస్కర్‌రెడ్డి తెలిపారు.

22న వాహనాల వేలం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పలు కేసుల్లో పట్టుబడిన వివిధ వాహనాలకు సంబంధించి ఈనెల 22న వేలం పాట నిర్వహిస్తున్నట్లు పులివెందుల ఎక్సైజ్ సిఐ రామాంజినాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. పులివెందుల స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌లో ఉదయం 11గంటలకు నిర్వహిస్తామన్నారు. వివరాలకు స్థానిక ఎంఫోర్సుమెంట్ ఇన్‌స్పెక్టర్, స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

నిరుద్యోగుల పక్షాన నిరసన

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

టిడిపి ఆధ్వర్యంలో సోమవారం నిరుద్యోగుల పక్షాన కలెక్టరేట్ వద్ద నిరసన చేపడుతున్నట్లు ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మైదుకూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం సమస్యలను ప్రభుత్వం దృష్టికి వినతిపత్రం రూపంలో తీసుకెళుతున్నామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ యువతకు స్వయం ఉపాధికి కార్పోరేషన్ల ద్వారా రుణాలివ్వాలన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. జిల్లాల వారీగా పారిశ్రామిక క్యారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సత్వరమే స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. నిరసన కార్యక్రమంలో జిల్లాలోని తెలుగు యువత సభ్యులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో టిడిపి నేతలు బుర్రి నాగరాజు, తుట్టె రాము, సురేష్, రాజశేఖర్, ప్రతాప్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నేట్లపల్లె శివరామ్

నేడు మురుగు కాలువల నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - జమ్మలమడుగు

మండలంలోని గొరిగినూరు గ్రామంలో మురుగు కాలువల నిర్మాణానికి సోమవారం ఉదయం ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డితో కలిసి భూమిపూజ చేయనున్నట్లు సర్పంచు పందింటి మత్తయ్య తెలిపారు. ఆ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి సహకారంతో ముందుకెళుతున్నామన్నారు. ఎన్నో ఏళ్లుగా తమ గ్రామంలో మురుగు కాలువలు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలం వస్తే రోడ్లన్నీ జలమయంతో ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందన్నారు. గొరిగినూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు.

అదుపుతప్పి బస్సు బోల్తా : ముగ్గురికి గాయాలు

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌పి, సిఐ

చింతకొమ్మదిన్నె : అయ్యప్ప భక్తులతో వెళుతున్న బస్సు అదుపు తప్పి బోల్తా పడిన సంఘటనలో ముగ్గురికి స్వల్ప గాయాలైనట్లు ఎస్ఐ భూమా అరుణ్‌రెడ్డి తెలి పారు. విషయం తెలి యగానే డిఎస్‌పి వెంకట శివారెడ్డి, రూరల్ సిఐ అశోక్‌రెడ్డి సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఎస్ఐ మాట్లాడుతూ రాజమండ్రి నుంచి అయ్యప్ప భక్తుల బస్సు ఆదివారం ఉదయం సుగాలి బిడికి వద్దకు రాగానే బస్సుకు డీజిల్ అయిపోవడంతో రోడ్డు పక్కన ఉంచాలని ప్రయత్నిస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. గాయపడినవారిలో తూర్పుగోదావరి జిల్లా కొత్తపల్లి మండలానికి చెందిన పుష్పాల మాణిక్యం, గుర్రాల సూర్యకుమారి, వర్షిని ఉన్నారని పేర్కొన్నారు.

పే అండ్ ప్లే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్టేడియాలను పే అండ్ ప్లే పేరుతో ప్రయివేటు కాంట్రాక్టర్లకు లీజుకు ఇవ్వలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జి.డేవిడ్ రాజ్ డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్టేడియాలను పే అండ్ ప్లే పేరుతో లీజ్‌కు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ(శాప్) నిర్ణయం తీసుకుని, ఆ మేరకు టెండర్లు కూడా అధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. దీన్ని డివైఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులను ప్రయివేటు వ్యక్తులకు ఇచ్చేందుకు టెండర్ నోటిఫికేషన్ కూడా జారీ చేశారన్నారు. దీన్ని జిల్లా క్రీడాకారులు, క్రీడా అభిమానులు తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. సమావేశంలో వెంకటేష్, షకీర్, ఓబులేశ్ పాల్గొన్నారు.

ఐకమత్యంతోనే సమస్యల పరిష్కారం

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

ప్రజాశక్తి - వేంపల్లె

వడియారాజుల సమస్యలు పరిష్కారం కావాలంటే వారిలో ఐక్యత ఉండాలని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. స్థానికంగా ఆదివారం వడియారాజుల కార్తీక వనభోజనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వడియారాజుల గురువైన ఇమిడి సిద్దేశ్వరయ్య హాజరయ్యారు. గండి రోడ్డులోని సాయి రజిత గ్యాస్ గౌడన్ నుండి 200 మంది మహిళలు కలశాలు పెట్టుకొని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. వడియారాజులు అందరూ కుటుంబ సభ్యులతో హాజరు కావడంతో పట్టణానానికి కొత్త కళ వచ్చింది. అనంతరం గండి రోడ్డులోని పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్లే రహదారిలో వడియారాజులు వన భోజనాలు చేపట్టి సమావేశమయ్యారు. వారి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఉత్సాహభరితంగా వడియారాజుల కార్తీక వనభోజనం కార్యక్రమం చేపట్టేందుకు ప్రణాళికలు చేపట్టాలని కోరారు. పార్టీలు పక్కన పెట్టి ఆపదలో ఉన్న వడియారాజులను ఆదుకొనేందుకు కృషి చేయాలని సూచించారు. ఆర్థికంగా వెనకబడిన వడియారాజులకు చేయూతనివ్వాలని కోరారు. తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గంలోని వడియారాజుల నాయకులు పాల్గొన్నారు.

మహిళా రైతుకు అవార్డు ప్రదానం

రామాపురం : రైతునేస్తం' 18వ వార్షికోత్సవ సందర్భంగా మండలానికి చెందిన మహిళా రైతు శ్రీదేవికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు స్వర్ణ భారత్ హైదరాబాద్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆదివారం అవార్డును అందజేశారు వ్యవసాయ రంగానికి జీవితాంతం సేవలందించిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ' డాక్టర్ ఐ.వి. సుబ్బారావు పేరిట రైతునేస్తం పురస్కారాలను వ్యవసాయ, అనుబంధ రంగాలలో విశేష ప్రతిభ కనపరచిన శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, విస్తరణ అధికారులు, ఆగ్రి జర్నలిస్టులను ఘనంగా సన్మానిస్తారు. ఇందులో భాగంగా ఆదివారం గోపాల్ భాయ్ సంతారియచే వ్యవస్థాపకులు బన్సీ గిరి గోశాల గోకుపామృతంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు నిర్వహించారు అనంతరం రైతు నేస్తం అవార్డును అన్నమయ్య జిల్లాకు చెందిన మహిళా రైతు శ్రీదేవికి అందజేశారు.

ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ప్రతి ఒక్కరిలో సేవాభావంతో పాటు సమాజ సేవకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయాలని అర్బన్ సిఐ సుధాకర్‌రెడ్డి, వైసిపి మైనార్టీ నాయకులు బెపారి మహ్మద్‌ఖాన్, ముస్లిం మత గురువు సర్కాజి రాత్రి అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో జరియా ఫౌండేషన్ వారి దాతృత్వంతో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిసర ప్రాంతాలలో చలితో ఇబ్బందులు పడుతున్న వృద్ధులకు వారి వంతు సహాయంగా దుప్పట్లు పంపిణీ చేయడం చాలా అభినందనీయమన్నారు. ప్రభుత్వాస్పత్రిలో వైద్యం కోసం వచ్చిన రోగులకు కూడా దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో తమల్ని భాగస్వాములుగా చేయడం చాలా హర్షణీయమన్నారు. ఎంతో మంది సరైన సదుపాయాలు లేకుండా రోడ్లు, బస్టాండ్, పరిసర ప్రాంతాలలో ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారికి దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఖైజర్, జిలాన్, మహమ్మద్ ఆలీ, కృష్ణ, జాబీర్, గౌస్ బాషా, రఫీ, జమాల్, హైదర్, సయ్యద్, యసుఫ్, షబ్బీర్, సైఫ్ పాల్గొన్నారు.

In the Court of the 5th Additional District Judge: Tirupati
A.S.No.94/2012
A.Vijaya and others ...Appellants
V/s
M.C.Venkatasubbaiah and others ..Respondents
NOTICE TO RESPONDENT NO.3 AND 4
R3) M.Venkata Lakshmi W/o Late M.Venkata Subbaiah, D.No.19/790, J.M.Street, Kadapa Town and Mandal, Kadapa District.
R4) M.Rajeswari, D/o M.Venkata Subbaiah, D.No.19/790, J.M.Street, Kadapa Town and Mandal, Kadapa District.
Please take Notice that the appellants filed the above appeal and you are added as Respondents 3 and 4 as LR's of M.C.Venkata subbaiah in view of his death in the above appeal and they also filed I.A.No: 153/2022 to receive additional evidence. The main appeal and said additional evidence petition stands posted to **29.11.2022** for your appearance. If you fail to appear in person or through an advocate and file your objections if any on the said date at 10.30 am., the matter will be decided in exparte.
M.NAGARAJU
Advocate, Tirupati

In the Court of the Senior Civil Judge:Gooty
H.M.O.P.125/2021
Between:
Iddarandla Padmavathi ...Petitioner
And
Iddarandla Nagarjuna ...Respondant
Notice to Respondant
Iddarandla Nagarjuna S/o I.Ramudu @ Ramudu, Driver R/at Chamaluru Village, H/o Yerragudi, R.S. Kondapuram Mandal, YSR Kadapa District.
పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తము 07-12-2022వ తేది ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
టి.ధనుంజయ, అడ్వకేట్
గుత్తి, సెల్:9885896307.